సోమవారం 16.06.2025

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 72 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00



తల్లికి వందనం పథకాన్ని కూటమి ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తోంది. రూ.10,090 కోట్లు విడుదల చేసి 67.27 లక్షల విద్యార్థులకు లబ్ధి చేకూర్చింది. కానీ వైసీపీ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. లోకేష్ విసిరిన సవాల్‌కు స్పందించలేక జగన్ మౌనంగా ఉన్నారు.

**ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ**



# ఆక్వా, వాణిజ్య రైతులను ఆదుకోండి

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ భేటీ

## హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోలుకు రూ.150 కోట్లు సాయం చేయండి

## ఆక్వా ఎగుమతులపై సుంకాల భారం తగ్గించేలా అమెరికాతో చర్చించండి

## పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపుపై పునరాలోచన చేయండి

## క్యాంప్ కార్యాలయంలో జరిగిన భేటీలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కోరిన సీఎం చంద్రబాబు.

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్రంలోని వివిధ వాణిజ్య పంటలు, ఆక్వా రైతుల కష్టాలపై సీఎం చంద్రబాబు–కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మధ్య జరిగిన భేటీలో కీలక చర్చ జరిగింది. ఏపీ పర్యటనకు వచ్చిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సీఎం క్యాంప్ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ భేటీలో హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు.. క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపు, ఆక్వా ఎగుమతులపై అమెరికా సుంకాల విధింపు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గింపు వంటి అంశాలపై ఇరువురు మధ్య చర్చ జరిగింది. ఆయా అంశాలపై రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను.. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. అలాగే ఈ ఇబ్బందులను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వ పరంగా తీసుకుంటున్న చర్యలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సీఎం చంద్రబాబు ఈ అంశాల్లో కేంద్ర సహకారాన్ని కోరారు.

**హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లకు రూ.150 కోట్లు ఇవ్వండి:** ప్రస్తుత సీజన్‌లో హెచ్డీ బర్లీ, వైట్ బర్లీ పొగాకు సాగు చేసిన రైతులు ధరలు తగ్గిపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. పొగాకు కొనుగోళ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలను ప్రారంభించిందని తెలిపారు. దీంట్లో భాగంగా రూ.300 కోట్ల వ్యయంతో 20 మిలియన్ కేజీల పొగాకు కొనుగోలు చేయాలని నిర్ణయించినట్టు సీఎం వెల్లడించారు. ఈ మేరకు బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో 7 కొనుగోలు కేంద్రాలను ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసినట్టు వివరించారు. కొనుగోళ్ల కోసం రూ.150 కోట్లను టొబాకో బోర్డు ద్వారా వ్యయం చేసేలా చూడాలన్నారు. ప్రస్తుతం ఏపీలో 1.31 లక్షల హెక్టార్లల్లో పొగాకు సాగు చేశారని గతేడాది కంటే ఈసారి సాగు విస్తీర్ణం పెరిగిందని సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. అంతర్జాతీయ మార్కెట్లో పొగాకుకు డిమాండ్ తగ్గడంతో ధరల విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాష్ట్రంలో పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్‌ను టొబాకో బోర్డు పరిధిలోకి తెచ్చేలా చట్టాన్ని సవరించాలని సీఎం చంద్రబాబు కోరారు.

**క్రూడ్ పామాయిల్‌పై సుంకం తగ్గింపు గురించి పునరాలోచన చేయండి:** క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని తగ్గించడం వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందిని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించడంతో పామాయిల్ రైతులకు సరైన ధర రావడం లేదని వివరించారు. క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకం విషయంలో పాత విధానాన్నే కొనసాగించాలని కోరారు. సుంకం తగ్గింపుతో కేంద్రం నిర్దేశించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ లక్ష్యాలను చేరుకోలేమన్న విషయాన్ని గమనించాలని చంద్రబాబు సూచించారు.

**ఆక్వా రైతులను ఆదుకోండి:** ఆక్వా ఎగుమతులపై అమెరికా విధించిన సుంకాల వల్ల ఏపీలోని 8 లక్షల ఆక్వా రైతులు నష్టపోతున్నారని కేంద్రమంత్రికి సీఎం చంద్రబాబు తెలిపారు. ఆక్వా ఉత్పత్తులపై అమెరికా విధించిన 27 శాతం సుంకాన్ని తగ్గించేలా ఆ దేశ అధికారులతో మాట్లాడాలని కోరారు. ఆక్వా రైతులపై ఈ టారిఫ్ భారం తగ్గించి సంక్షోభం నుంచి బయటపడేసేలా కేంద్రం చొరవ తీసుకోవాలని కోరారు. అమెరికా విధించిన సుంకాల వల్ల ఆక్వా రైతులు, హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతి దారులు సంక్షోభంలో పడ్డారని ముఖ్యమంత్రి వివరించారు.

**మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీని తగ్గించండి:** మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీని 12 నుంచి 5 శాతానికి తగ్గించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను సీఎం చంద్రబాబు కోరారు. మామిడి తాండ్రపై 5 శాతం జీఎస్టీ విధిస్తున్నారని, అదే తరహాలో మ్యాంగో పల్ప్‌కు కూడా వర్తింపచేయాలని సూచించారు. జీఎస్టీ తగ్గిస్తే మామిడి రైతులకు, పల్ప్ పరిశ్రమలకు మిగతా 2లో...

# జగన్‌కు కడుపుమంట

- **తల్లికి వందనం”పై విష ప్రచారంపై లోకేష్ ఘాటుగా స్పందన**



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న “తల్లికి వందనం” పథకంపై వైసీపీ నేతల విష ప్రచారాన్ని విద్యా, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. ప్రజల చేత ఈ పథకానికి విశేష స్పందన లభించడంతో, తల్లుల కళ్లలో ఆనందాన్ని చూసి జగన్‌కు కడుపుమంట పెరిగిందని ఎద్దేవా చేశారు. వైసీపీ అనుబంధ పత్రికల ద్వారా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఆరుగురికంటే ఎక్కువ మంది పిల్లలున్న తల్లులకు, అనాథ శరణాలయాల్లో ఉన్న పిల్లలకు మిగతా 2లో...

# సైప్రస్ చేరుకున్న మోదీ

- ఎయిర్ పోర్టుకు వచ్చిన దేశాధ్యక్షుడు
- ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటన ప్రారంభం
- తొలి విడతగా సైప్రస్‌కు చేరుకున్న భారత ప్రధాని
- విమానాశ్రయంలో మోదీకి ఆత్మీయ స్వాగతం పలికిన సైప్రస్ అధ్యక్షుడు
- భారత్-సైప్రస్ ద్వైపాక్షిక సంబంధాలపై కీలక చర్చలు
- వాణిజ్యం, పెట్టుబడులే ప్రధాన అజెండా
- రెండు దశాబ్దాల తర్వాత ఓ భారత ప్రధాని సైప్రస్ సందర్శన

మిగతా 2లో...



# తల్లికి వందనం.. ఓ భరోసా



- **చదువే మార్గం - ప్రతి విద్యార్థికి ప్రభుత్వం అండగా నిలుస్తోంద**
- **మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. గుంటూరులో విలేకరులతో మాట్లాడిన ఆయన, ప్రతి విద్యార్థి రాష్ట్రానికి, దేశానికి అసెట్ అని పేర్కొన్నారు. చదువు ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిలో మార్పు సాధ్యమవుతుందన్న దృష్టితో ముఖ్యమంత్రి చంద్రబాబు తల్లికి వందనం పథకాన్ని తీసుకొచ్చారని చెప్పారు. ఈ పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు అందజేస్తున్నామన్నారు. మంచి ఆహారం తీసుకోవడం, అవసరమైన పుస్తకాలు కొనడం వంటి అవసరాల కోసం ఈ ఆర్థిక సహాయం ఉపయోగపడుతుందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మిగతా 2లో...

# యోగాంధ్రకు ఆహ్వానం

- ఈ నెల 21న విశాఖలో ‘యోగాంధ్ర’ కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ప్రధాని నరేంద్ర మోదీ
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రజలకు ఆహ్వానం
- యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం పెంపు
- కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో నిర్వహించేందుకు సన్నాహాలు

మిగతా 2లో...




# 20, 21 తేదీల్లో జరగాల్సిన.. డీఎస్సీ పరీక్షల తేదీలు మార్పు

- **ఆ అభ్యర్థులకు జూలై 1, 2 తేదీల్లో పరీక్షలు నిర్వహణ**
- **వెల్లడించిన మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి**

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినది. ఈ నేపథ్యంలో జూన్ 20, 21 తేదీల్లో జరగాల్సిన డీఎస్సీ పరీక్షల తేదీలను మార్పు చేస్తున్నట్లు మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. యోగా డే సందర్భంగా పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను దృష్టిలో ఉంచుకుని వారి రాకపోకలకు అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో ఈ పరీక్షల తేదీలు మార్చినట్లు తెలిపారు. ఈ అభ్యర్థులకు జూలై 1, 2 తేదీల్లో పరీక్ష నిర్వహిస్తామని, మిగతా 2లో...

# ప్రపంచ స్థాయిలో చేనేత గుర్తింపు



- **రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్**

**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ప్రపంచ స్థాయిలో చేనేతకు తగిన గుర్తింపుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన గుంటూరు జిల్లా మంగళగిరి జాతీయ రహదారి వెంబడి తెనాలి ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న సీఎన్ఆర్ హ్యాండ్లూమ్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్మికులు, సిబ్బందితో సరదాగా ముచ్చటించి మగ్గంపై చీరను నేశారు. ఈ సందర్భంగా సీఎన్ఆర్ హ్యాండ్లూమ్స్ లోని పట్టు, కాటన్ వస్త్రాలు, ఇతర డ్రెస్ మెటీరియల్స్ తయారీ, మిగతా 2లో...

# మహిళలపై దాడి దారుణం




- **వైసీపీ విధ్వంస రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలే తీర్పు చెప్పాలి**
- **మంత్రి కొలుసు పార్థసారథి**

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** వైసీపీ ఛానెల్‌లో మహిళలను అవమానపరిచిన నేపథ్యంలో పొదిలిలో జరిగిన శాంతియుత నిరసన కార్యక్రమంలో మహిళలపై రాళ్లు, చెప్పులు వేయడాన్ని మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రంగా ఖండించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. “మహిళలు తమ మనోభావాలు చెబుతున్నారనే కారణంతో రాళ్లు వేయడమా? ఇది ఎలా న్యాయమవుతుంది?” అని ప్రశ్నించిన మంత్రి... ఇది వైసీపీ నేర రాజకీయాల ధోరణికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, అలాంటి హక్కును హింసతో అణచేందుకు ప్రయత్నించడం అసహనపూరిత చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. పొదిలిలో జగన్ చేపట్టిన ర్యాలీ రైతులను పరామర్శించేందుకా? లేక విధ్వంసానికి నాంది పలకేందుకా? అనే అనుమానాలు ప్రజల్లో మిగతా 2లో...

# ఆత్మరక్షణ కోసమే ప్రతిదాడులు..

- **అందుకు అంగీకరిస్తే ఆపేస్తాం: ఇరాన్**

**ఇరాన్:** అణుస్థావరాలే లక్ష్యంగా గగనతల దాడులకు దిగిన ఇజ్రాయెల్‌పై అంతే స్థాయిలో ప్రతిదాడి చేసిన ఇరాన్ కీలక ప్రకటన చేసింది. కేవలం ఆత్మరక్షణ కోసమే ‘టెల్ అవీవ్’పై దాడి చేయాల్సి వచ్చిందని పేర్కొంది. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై ఇజ్రాయెల్ సైనిక చర్యను నిలిపివేస్తే.. తాము కూడా దాడులు ఆపేస్తామని ప్రకటించింది. మిగతా 2లో...



# నదిలో కూలిన వంతెన.. పలువురి గల్లంతు!

**పుణె( జర్నలిస్ట్ ఫైల్ ) :** పుణెలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇంద్రాయణి నదిపై ఉన్న ఓ వంతెన కుప్పకూలింది. ఈ ఘటనలో అనేక మంది పర్యటకులు గల్లంతయ్యారు. వీరిలో నలుగురు ప్రాణాలు కోల్పోగా ఆరుగురిని స్థానికులు రక్షించినట్లు సమాచారం. మిగతావారి కోసం గాలింపు కొనసాగుతోంది.

పుణె జిల్లాలోని ఇంద్రాయణి నదిపై కుందమాలా పర్యాటక ప్రాంతానికి ఆదివారం పర్యటకులు పోటెత్తారు. మిగతా 2లో...



## ఆక్వా,వాణిజ్య రైతులను ఆదుకోండి

(మొదటి పేజీ తరువాయి)
ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లినట్టు సీఎం చంద్రబాబు పీయూష్ గోయల్‌కు వివరించారు. సీఎం చంద్రబాబు చేసిన విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలోని పొగాకు, పామాయిల్, మామిడి రైతులకు మేలు కలిగేలా చర్యలు చేపడతామని అన్నారు. భేటీ అనంతరం కేంద్రమంత్రిని సీఎం చంద్రబాబు శాలువాతో సత్కరించి.. జ్ఞాపికను అందచేశారు.

## జగన్‌కు కడుపుమంట

(మొదటి పేజీ తరువాయి)
ఇప్పటివరకు డబ్బులు జమ కాకపోవడానికి కారణం సచివాలయ సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ ముప్పైనదని, అదే పూర్తయిన వెంటనే వారికి నిధులు జమ అవుతాయని లోకేష్ స్పష్టం చేశారు."మీ పాలనలో దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడం మామూలే. అందుకే అందరూ అలాగే చేస్తారనుకుంటారా? మాది ప్రజా ప్రభుత్వం... తప్పు చేయం, చేయనివ్వం," అంటూ జగన్ పాలనపై ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు.జగన్‌కు కడుపుమంట మూడింతలు పెరిగిందని, అవసరమైతే రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తానంటూ విమర్శలు గుప్పించారు. "వాడండి... కాస్త తగ్గుతుందేమో," అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న ప్రభుత్వంపై వక్ర ప్రచారానికి దిగిన వైసీపీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని లోకేష్ పేర్కొన్నారు.

## 20, 21 తేదీల్లో జరగాల్సిన.. డీఎస్సీ పరీక్షల తేదీలు మార్పు

(మొదటి పేజీ తరువాయి)
దీనికి సంబంధించి పరీక్షా కేంద్రాలు, పరీక్ష తేదీలను మార్చిన హాల్ టిక్కెట్లు AP MEGA DSC-2025 website: https://apdsc.apcfss.inలో 25.06.2025 అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి మార్చిన హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకొని వాటి ప్రకారం పరీక్షలకు హాజరు కావాల్సిందని మెగా DSC-2025 కన్వీనర్ ఎం.విక్రృష్ణారెడ్డి కోరారు.

## మహిళలపై దాడి దారుణం

(మొదటి పేజీ తరువాయి)
కలుగుతున్నాయని మంత్రి అన్నారు. "రైతుల కోసం అంటూ వెళ్లిన ర్యాలీలో 'ఎవరైనా సరే రండి, తొక్కి పడేస్తాం' అనే ప్లకార్డులు ఎందుకు? రైతులకు న్యాయం కావాలంటూ నినాదాలు ఉండాలి. కానీ వైసీపీ ప్రవర్తన మాత్రం రౌడీల మాదిరి ఉంది" అని విమర్శించారు.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలపై దాడి చేయడమంటే మానవత్వానికి వ్యతిరేకం అని పార్థసారథి అభిప్రాయపడ్డారు. "వైసీపీ ర్యాలీల్లో రౌడీలను చేరదీసి రాళ్లు వేయించారు. పోలీసులకే రక్షణ లేకుండా చేశారు. ఇదంతా చూస్తూ ప్రభుత్వం ఊరుకోదు" అని హెచ్చరించారు.జగన్‌కు నిజంగా రైతుల సమస్యల పట్ల చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాల్సిందని పార్థసారథి అన్నారు. "తన పదవికోసం అరగంట మాట్లాడటమే తప్ప, ప్రజల సమస్యలపై జగన్ అసెంబ్లీలో ఒక్కమాటైనా చెప్పారు? విద్యార్థుల సమస్యలపై స్పందించారా?" అని నిలదీశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులకు, విద్యార్థులకు, తల్లులకు అనేక మేలుకాలిన పథకాలు అందించిందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం, దీపం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలతో ప్రజలకు భరోసా కల్పిస్తున్నామన్నారు. "వైసీపీ ప్రభుత్వం రూ.14 వేలు ఇస్తే, మేము రైతుకు రూ.20 వేలు అందిస్తున్నాం. ఈ ప్రభుత్వం పూర్తిగా ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోంది" అని వివరించారు.వైసీపీ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలు చేపడుతోందని, ఇలాంటి శక్తులపై ప్రజలే తీర్పు చెప్పాల్సిన అవసరం ఉందని మంత్రి పార్థసారథి అన్నారు. "వైసీపీ నాయకులు రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయాలని చూస్తున్నారు. కానీ మా ప్రభుత్వం శాంతియుత పాలనతో ముందుకెళ్తోంది" అని స్పష్టం చేశారు.

## తల్లికి వందనం.. ఓ భరోసా

(మొదటి పేజీ తరువాయి)
సుమారు 67 లక్షల మంది విద్యార్థులకు ఈ సాయం అందించడమంటే ఊహించనంత పెద్ద స్థాయిలో ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు.తల్లులందరూ తమ పిల్లలను చదివించాలన్నదే చంద్రబాబు, లోకేష్ దృష్టి అని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యను అభివృద్ధి చేయడంలో అటల్ ల్యాబ్స్ వంటి ఆధునిక ఆవిష్కరణలతో ముందడుగు వేస్తున్నారని కొనియాడారు. స్కూల్ మెయింటనెన్స్ కోసం కూడా ప్రభుత్వం రూ.2 వేలు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఇది గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో అయినప్పటికీ ఇప్పుడు విమర్శించడం విడ్డూరమన్నారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, "ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మఒడి ఇస్తాం" అని చెప్పి చివరికి కేవలం 42 లక్షల మందికే ఇవ్వడం జరిగినట్లు గుర్తు చేశారు. ఇదే సమయంలో తల్లికి వందనం పథకం ద్వారా ఒక్క తల్లికి నలుగురు పిల్లలు ఉన్నా రూ.60 వేలు నేరుగా ఖాతాలో జమవుతున్నాయని స్పష్టం చేశారు.ప్రతిపక్ష నాయకులు చేస్తున్న వక్రప్రచారాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, అసత్యాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. "మనం కలిసికట్టుగా మంచి ప్రభుత్వాన్ని ఏర్పరచుకున్నాం. ఇచ్చిన హామీలను ఒకటి తర్వాత ఒకటి నెరవేర్చుతున్నాం. సంక్షేమం మాత్రమే కాదు అభివృద్ధికీ తగిన ప్రాధాన్యత ఇస్తున్నాం," అంటూ మంత్రి పేర్కొన్నారు.విద్యకు పునాది వేస్తూ విద్యార్థుల జీవితాలను వెలుగుల్లోకి తీసుకొచ్చేలా తల్లికి వందనం వంటి పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో మతసామరస్య సందేశం

**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** జమాతే ఇస్లామీ హింద్ గుంటూరు నగర శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరులోని బ్రాడీపేట పదో లైనులో గల పెన్షనర్స్ భవన్‌లో ఈద్ మిలాప్ కార్యక్రమం భిన్న మతాల ప్రజలు పాల్గొని ఘనంగా జరిగింది. మతసామరస్యాన్ని చాటే విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వి. లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ, భారత్ ఓ మతసామరస్య భూమి అని, ఇక్కడ అన్ని మతాలు కలిసి జీవిస్తున్నాయని గుర్తుచేశారు. కొన్ని శక్తులు మతాల మధ్య చిచ్చుపెట్టి దురుద్దేశాలతో దేశాన్ని బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నాయని, అలాంటి కుట్రలను సమష్టిగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.పటాన్ ఖాసింఖాన్ మాట్లాడుతూ, బక్రీద్ పండుగ సారాంశం శాంతి, సమానత్వం అని అన్నారు. సమస్త మానవజాతికి ఒకటే మూలం, ఒకటే సృష్టికర్త అనే సూత్రాన్ని ఈ పండుగ ప్రతిబింబిస్తుందన్నారు.కార్యక్రమాన్ని నగర శాఖ అధ్యక్షుడు యాసీన్, బాపట్ల జిల్లా అధ్యక్షుడు సుభాన్ సమన్వయం చేశారు. నగర మీడియా ఇంచార్జ్ షేక్ ముస్తఫా పర్యవేక్షణలో కార్యక్రమం శాంతియుతంగా సాగింది. చివరిగా అతిథులందరికీ విందు భోజనం ఏర్పాటు చేయడంతో ఈద్ మిలాప్ కార్యక్రమం మతాల మధ్య సౌభ్రాతృభావానికి ప్రతీకగా నిలిచింది.

# సైప్రస్ చేరుకున్న మోదీ

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా ఆదివారం సైప్రస్‌కు చేరుకున్నారు. కెనడా, క్రొయేషియాలను కూడా సందర్శించనున్న ఈ పర్యటనకు సైప్రస్‌తో శ్రీకారం చుట్టారు. ఈ పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

సైప్రస్‌లోని విమానాశ్రయంలో ప్రధానమంత్రి మోదీకి ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్, ఆర్థిక మంత్రి కాన్‌స్టాంటినోస్ కోంబోస్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ ఘన స్వాగతం ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక, గాఢమైన సంబంధాలకు అద్దం పడుతోంది. తన రాకకు సంబంధించిన చిత్రాలను ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు.

ఈ సందర్భంగా సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ కూడా ఎక్స్ ద్వారా ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతూ, "ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సైప్రస్‌కు స్వాగతం! యూరోపియన్ యూనియన్ ఆగ్నేయ సరిహద్దు, మధ్యధరా సముద్ర ముఖద్వారం వద్ద ఇది ఒక చారిత్రాత్మక పర్యటన. అపరిమితమైన వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఇది ఒక నూతన అధ్యాయం. మనం కలిసికట్టుగా మరింత పురోగతి సాధించడానికి, పరివర్తన చెందడానికి, మరింత అభివృద్ధి చెందడానికి వాగ్దానం చేస్తున్నాం" అని పేర్కొన్నారు.

సైప్రస్ అధ్యక్షుడి ఆత్మీయ ఆతిథ్యానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలుపుతూ, "సైప్రస్‌లో అడుగుపెట్టాను. విమానాశ్రయంలో నన్ను స్వాగతించినందుకు సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్‌కు నా ధన్యవాదాలు. ఈ పర్యటన భారత్-సైప్రస్ సంబంధాలకు, ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడులు వంటి



రంగాల్లో మరింత ఊపునిస్తుంది" అని తన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌లో పర్యటించడం ఇదే ప్రథమం కావడం గమనార్హం. ఈ పర్యటన సందర్భంగా ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పెంపొందించుకోవడం, వాణిజ్యం, పెట్టుబడులు, భద్రత, సాంకేతికత వంటి రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునే మార్గాలపై విస్తృతంగా చర్చించనున్నారు.

## యోగాంధ్రకు ఆహ్వానం

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** విశాఖలో ఈ నెల 21న 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో 5 లక్షల మందితో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏపీలోని కూటమి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో, యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు సోషల్ మీడియాలో స్పందించారు.

"ప్రపంచానికి భారత దేశం ప్రసాదించిన దివ్య వరం...యోగ. ఆరోగ్యాన్నే కాకుండా ఆయుష్షును పెంచే యోగ మన జీవన విధానం కావాలి. ఈ నెల 21న విశాఖపట్నంలో 11వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ గారు ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. రండి%ౌ% మీరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనండి. యోగాను జీవితంలో భాగం చేసుకుందాం%ౌ% ఆరోగ్యంగా జీవిద్దాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.



"ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతగానో తోడ్పడుతుంది. ఈ నెల 21వ తేదీన విశాఖపట్నంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచ యోగా దినోత్సవంలో మన భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటున్నారు. రికార్డు స్థాయిలో నిర్వహించే ఈ వేడుకను విజయవంతం చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరుతున్నాను. యోగా వ్యాయామం మాత్రమే కాదు మన జీవన విధానం అని చాటిచెప్పండి" అని నారా లోకేశ్ వివరించారు.

## ఆత్మరక్షణ కోసమే ప్రతిదాడులు..

(మొదటి పేజీ తరువాయి)
ఈమేరకు ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరాక్చీ వెల్లడించారు. శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం వరకు వందల సంఖ్యలో క్షిపణులను ఇరాన్ ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో సుమారు 10 మంది మృతి చెందగా.. 200 మంది వరకు గాయపడినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది.

పరిస్థితులు డిమాండ్ చేస్తే తప్ప ఇజ్రాయెల్‌తో వివాదాన్ని పొరుగుదేశాలకు విస్తరించాలని ఇరాన్ భావించడం లేదని అబ్బాస్ అరాక్చీపేర్కొన్నారు. మరోవైపు టెహ్రాన్ అణ్వాయుధాలు తయారు చేస్తే తమకు ముప్పు ఉందని, దానిని అడ్డుకునేందుకే అణు స్థావరాలపై దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ వాదిస్తోంది. వాటిని సమూలంగా నేలమట్టం చేసేంత వరకు దాడులు కొనసాగిస్తామని చెబుతోంది. ఈ నేపథ్యంలో అబ్బాస్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**ఇజ్రాయెల్‌ది వ్యూహాత్మక తప్పిదం**

ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ క్షేత్రమైన 'ది సౌత్ పార్స్ క్షేత్రం' ఇజ్రాయెల్ దాడి చేయడంపై అబ్బాస్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ క్షేత్రాన్ని ఖతార్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నట్లు చెప్పిన ఆయన.. ఇజ్రాయెల్ దుందుడుకు చర్యకు ఇదో ఉదాహరణ అని అన్నారు. యుద్ధాన్ని విస్తరించాలన్న కాంక్షతోనే ఇలాంటి ప్రమాదకర చర్యకు పాల్పడిందని వ్యాఖ్యానించారు. "వివాదాన్ని పర్షియన్ గల్ఫ్ వరకు లాగడం ఓ వ్యూహాత్మక తప్పిదం, యుద్ధాన్ని ఇరానియన్ భూభాగం దాటి విస్తరించాలనే ఉద్దేశంతోనే ఇజ్రాయెల్ ఇలాంటి చర్యలకు పాల్పడుతోంది" అని అబ్బాస్ అన్నారు.

**డేంజర్ లైన్ దాటేసింది**

అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఇరాన్‌లోని అణుస్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ ఇప్పటికే డేంజర్ లైన్ దాటేసిందని అబ్బాస్ అన్నారు. ఇరాన్- అమెరికా మధ్య అణు చర్చలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ తరహా పరిస్థితులు ఎదురుకాకపోతే అమెరికాతో అణు ఒప్పందానికి మార్గం తెరిచే ఉండేదని అన్నారు. ఇజ్రాయెల్ దాడులకు అమెరికా మద్దతిస్తున్నట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, అగ్రరాజ్యం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోతే ఇజ్రాయెల్ తమపై దాడి చేసి ఉండేది కాదని తెలిపారు. తన తప్పు లేదని అమెరికా నిరూపించుకోవాలంటే ఇజ్రాయెల్ దాడులను బహిరంగంగా ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా టెల్ అవీవ్ చేస్తున్న దాడులపై ఐక్యరాజ్యసమితి ఉదాసీనత చూపిస్తోందని ఆరోపించారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిన ఇజ్రాయెల్‌ను కాదని, పాశ్చాత్య దేశాలు ఇరాన్‌ను తప్పుబడుతున్నాయని అన్నారు.

## డయేరియా నివారణ అవగాహన పోస్టర్ల విడుదల

తెనాలి ( జర్నలిస్ట్ ఫైల్ ) : ఐదు సంవత్సరాల లోపు చిన్నారుల్లో డయేరియా నివారణకు అవగాహన కల్పించే ఉద్దేశంతో తయారుచేసిన వాల్ పోస్టర్లను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెనాలిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంప్లిమెంటేషన్ ఫేజ్ - 2 కార్యక్రమం క్రింద జూన్ 16 నుంచి జూలై 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా డయేరియా నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు ఓఆర్ఎస్ పొడి, జింక్ టాబ్లెట్లను ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి సెంటర్లో ఓఆర్ఎస్, జింక్ కార్నర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. చిన్నారులు ఎవరూ డయేరియాతో మృతిచెందకుండా ఉండేలా ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొర్ర విజయలక్ష్మి, జిల్లా



వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్ బాబు, తెనాలి ఉపజిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ, నందులపేట యూపిహెచ్‌సీ వైద్య అధికారి డాక్టర్ వేముల ప్రియాంక, ఆరోగ్య విస్తరణ అధికారి అందె బాలచంద్ర మౌళి, హెల్త్ సూపర్వైజర్ వావిలాల సీతారామశాస్త్రి, 104 డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం. రాఘవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేదర్లను ఎస్టీలలో చేర్చాలి

**● సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి మస్తాన్ రావు**

**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్ )**కులవృత్తికి ఆదరణ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కూటమి ప్రభుత్వం వచ్చాక తమ సమస్యలు పరిష్కారం అవుతాయి అన్న నమ్మకం పెరిగిందని రాష్ట్ర మేదర్ల సంఘం అధ్యక్షులు జొరిగే మస్తాన్రావు పేర్కొన్నారు. స్థానిక గంగానమ్మపేటలో ఆదివారం పట్టణ మేదర్ల సంఘం ఆధ్వర్యంలో సంఘీయ విద్యార్థులకు నోట్ పుస్తకాలు , టెన్త్ లో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ మేదర్ల సంఘం అధ్యక్షులు కనికరం యోగేష్ అధ్యక్షత వహించిన సమావేశంలో రాష్ట్ర మేదర్ల సంఘం అధ్యక్షులు జొరిగేమస్తాన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మస్తాన్ రావు, మాట్లాడుతూ సంఘీ విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించడం అభినందనీయమన్నారు. టెన్త్ మెరిట్ విద్యార్థులకు



ఈ సంవత్సరం నుండి నగదు ప్రోత్సాహకాలను అందించే విధానాన్ని అమలు చేయడం శుభపరిణామం అన్నారు. తమ సమస్యలను వివరిస్తూ, రాష్ట్రంలో వెనుకబడిన వర్గంగా చలామణి అవుతున్న తమకు, ప్లాస్టిక్ వస్తువుల కారణంగా, తాము తయారు చేసే బుట్టలు తట్టలు, చేటలకు, ఆదరణ తగ్గిందని అన్నారు.

2005 లో నిర్వహించిన సర్వేలో మేదర్లు గిరిజన సాంప్రదాయ రీతిని అవలంబిస్తున్నారని వారిని ఎస్టీలుగా గుర్తించవచ్చని కేంద్రానికి ఒక నివేదిక అందజేసినట్లు తెలిపారు. 2014లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మేదర్లను ఎస్టీల్లో చేర్చడానికి అన్ని విధాలుగా అర్హులుగా గుర్తించారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు తమ సామాజిక వర్గాన్ని ఎస్టీల్లోకి మార్చాలన్న తమ డిమాండ్ ను వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనే మేదర్లు బీసీలుగా ఉన్నారని, ఇతర రాష్ట్రాల్లో వారిని ఎస్టీలు గానె పరిగణిస్తూ , ప్రభుత్వపరమైన ప్రయోజనాలను అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, టెన్త్ మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అతిధుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ల సంఘం రాష్ట్ర కోశాధికారి సిరిగిరి మంగారం, పిల్లి మాణిక్యరావు, నంది కంటి హనుమాన్ ప్రసాద్, కొండ భాను మేదర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయిలో చేనేత గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)
పద్ధతులు, నాణ్యత, నిర్వహణ గురించి సీఎన్ఆర్ హ్యాండ్లూమ్స్ యజమాని, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి చేనేత రంగం ఒక మూల స్తంభంగా అభివర్ణిస్తూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం వల్ల చేనేత రంగం ప్రగతి పథంలో సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు దుశ్శాలువా కప్పి సత్కరించారు.

## నదిలో కూలిన వంతెన.. పలువురి గల్లంతు!

(మొదటి పేజీ తరువాయి)
అక్కడున్న ఇనుప వంతెనపై అనేక మంది వచ్చి నిలబడిన క్రమంలోనే కొంతభాగం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో అనేక మంది నదిలో కొట్టుకుపోయారు. వెంటనే రంగంలోకి దిగిన స్థానిక పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. పలువురిని రక్షించినప్పటికీ.. అనేక మంది జాడ తెలియరాలేదు. ఇంద్రాయణి నదిపై ఈ ఇనుప వంతెనను 30 ఏళ్ల క్రితం నిర్మించినట్లు స్థానిక ఎమ్మెల్యే వెల్లడించారు. ఇది కేవలం కాలినడక మార్గమే. ప్రమాద సమయంలో వంతెనపై దాదాపు 100 మంది ఉన్నారని, అందులో అనేక మంది ఒడ్డుకు చేరుకున్నప్పటికీ పలువురు గల్లంతయ్యారని చెప్పారు. ఇదిలాఉంటే, మహారాష్ట్రలో అనేక ప్రాంతాల్లో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. పుణెతోపాటు, పింప్రీ చించ్వాడ్ ప్రాంతాలకు వాతావరణశాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

**అందుకే.. ఆ వంతెన కూలిపోయింది: అజిత్ పవార్**

మహారాష్ట్రలోని ఇంద్రాయణి నదిపై వంతెన కూలిపోయిన ఘటనపై రాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ స్పందించారు. వంతెన కూలిపోవడానికి గల కారణాలు తెలిపారు. ఏళ్ల కిందట నిర్మించిన ఈ ఇనుప వంతెన తుప్పు పట్టడం వల్లే కూలిపోయిందని అన్నారు.

"పుణె జిల్లాలోని ఇంద్రాయణి నది ఉన్న ఆ వంతెనను ఏళ్ల కిందట ఇనుముతో నిర్మించారు. మాకు అందిన సమాచారం ప్రకారం.. రాష్ట్రంలో కురిసిన వర్షం కారణంగా అది బాగా తుప్పు పట్టింది. అది కూలిపోయే సమయంలో అధిక సంఖ్యలో జనం దానిపై ఉండడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. నదిపై కొత్త వంతెన నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది" అని అజిత్ పవార్ పేర్కొన్నారు. మరోవైపు, ఈ ఘటనపై సీఎం దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు.


## కాకతీయ కో-ఆపరేటివ్ సొసైటీ సేవల విస్తరణకు సహకరిస్తాం



**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్ )** కాకతీయ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా గుంటూరు జిల్లాలో 11బ్రాంచీల ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడం అభినందనీయమని ,సొసైటీ బ్యాంక్ సేవలు మరో రెండు జిల్లాలకు విస్థరించేందుకు తమవంతు సహకారం అందిస్తామని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు.

ఆదివారం తెనాలి వచ్చిన ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్, కాకతీయ కోపరేటివ్ సొసైటీ కార్యవర్గం ఆహ్వానం మేరకు, కాకతీయ కో-ఆపరేటివ్ సొసైటీని సందర్శించారు. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ డివిల్ కాంతారావు తమ సంస్థ ద్వారా ఖాతాదారులకు , అందుతున్న సేవలను వివరించారు. ఉమ్మడి కృష్ణ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కూడా తమ సంస్థను విస్తరించాలన్న సంకల్పాన్ని సొసైటీ కార్యవర్గం మంత్రి సత్య కుమార్ కు వివరించారు. పర్మిషన్ కొరకు తగువిధంగా సహకరించాలని కోరారు. లాభాల బాటలో కోపరేటివ్ సొసైటీని విజయవంతంగా నడిపిస్తున్న సొసైటీ కార్యవర్గం ఆలోచనలకు, మంత్రి సత్య కుమార్ సానుకూలంగా స్పందించారు. కోపరేటివ్ సెక్టార్ ద్వారా మెరుగైన సేవలు అందించే ద్వారా మరి కొంతమందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అన్న భావనను మంత్రి వ్యక్తం చేశారు. ఈ విషయమై తమ వంతు సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో దావులూరి చక్రధర్, కటారి వాసుదేవ నాయుడు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏ ఓ గా సుధాకర్ నియామకం



**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్ )**కాకుమాను మండలం నూతన వ్యవసాయ శాఖ అధికారిగా వి. సుధాకర్ నియామకం అయినారు. ఈయన సాధారణ బదిలీలలో భాగంగా ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం నుండి కాకుమాను మండలం వచ్చారు.గతంలో కాకుమాను లో ఏ ఓ గా పనిచేసిన కిరణ్మయి బాపట జిల్లా చీరాల కు బదిలీ అయినారు. ఈ సందర్భం గా నూతన వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలంలో వ్యవసాయాన్ని అభివృద్ధి పదంలోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# దాడులు కొనసాగితే.. టెహ్రాన్ శిథిలం

## ఇజ్రాయెల్ రక్షణమంత్రి హెచ్చరిక



**టెల్అవీవ్, జూన్ 15:** ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్ అణుస్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఇరాన్ సైతం ఇజ్రాయెల్పై ప్రతిదాడులు చేస్తోంది. తొలుత భారీసంఖ్యలో డ్రోన్లను టెల్ అవీవ్పైకి పంపిన టెహ్రాన్ ఆ తర్వాత వందల సంఖ్యలో క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఆగ్రహానికి గురైన ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్ ఇరాన్పై తీవ్రంగా మండిపడ్డారు. ఇరాన్ తమ దేశంపై క్షిపణులను ప్రయోగించడం కొనసా గిస్తే టెహ్రాన్ తగలబడిపోతుందని హెచ్చరించారు. పౌర నివాసాలపై దాడులు చేసి వారికి హాని తలపెట్టాలని చూస్తే ఆ దేశం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఖమేనీ తన చర్యలతో తన దేశంలోని ప్రజలను ప్రమాదం లోకి నెట్టేస్తున్నారని అన్నారు.

**టెహ్రాన్పై దాడులకు వైమానిక దళం సిద్ధం : ఐడిఎఫ్**
ఇరాన్లోని పలు లక్ష్యాలపై తిరిగి దాడులు చేయడానికి తమ దేశ వైమానిక దళం సిద్ధంగా ఉందని ఐడిఎఫ్ తెలిపింది. ఈ మేరకు ఉన్న తాధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఇందుకోసం ఐడిఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్, ఇజ్రాయెల్ వైమానిక దళ చీఫ్ మేజర్ జనరల్ టోమర్ బార్ పరిస్థితులను అంచనా వేస్తున్నట్లు సమాచారం. కాగా టెల్అవీవ్పై టెహ్రాన్ చేస్తున్న దాడుల్లో ముగ్గురు ఇజ్రాయెల్ పౌరులు ప్రాణాలు కోల్పోయారు.

**అమెరికా, ఫ్రాన్స్, యుకె స్థావరాలపై దాడులు చేస్తాం : ఇరాన్:** తాము ఇజ్రాయెల్పై చేస్తున్న దాడులను ఆపడానికి అమెరికా, యుకె, ఫ్రాన్స్ వంటి దేశాలు ఇజ్రాయెల్కు సహకరిస్తే పశ్చిమా సియాలోని ఆయా దేశాల స్థావరాలను, నౌకలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. తమపై దాడులకు పాల్పడుతున్న టెల్అవీవ్కు వాషింగ్టన్ మద్దతునిస్తుందని ఇప్పటికే ఇరాన్ అధికారులు ఆరోపించిన విషయం తెలిసిందే. కాగా అవన్నీ తప్పుడు ప్రచారాలని అగ్రరాజ్యం కొట్టిపడేసింది.

ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్పై ఇజ్రాయెల్ గురువారం అర్ధరాత్రి భీకరమైన దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇరాన్కు చెందిన పలు కీలక మిలిటరీ అధికారులు, అణుశాస్త్రవేత్తలు మృతి చెందారు. దీనికి ప్రతీకారంగా ఇరాన్ కూడా భారీ దాడులకు దిగింది. శుక్రవారం అర్ధరాత్రి టెల్అవీవ్, జెరూసలేం లక్ష్యంగా ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. ఆయా ప్రాంతాల్లో డజన్ల కొద్దీ క్షిపణి దాడులు చేసింది. శనివారం ఇరుదేశాలు మళ్లీ ఒకదానిపై ఒకటి డ్రోన్లతో విరుచుకుపడ్డాయి.

**అయతుల్లా ఖమేనీ నివాస సమీపంలో వైమానిక దాడులు:** ఇజ్రా యెల్-ఇరాన్ మధ్య నెలకొన్న భీకర యుద్ధంలో పశ్చిమాసియా భగ్గుమంది. మిలిటరీ స్థావరాలే లక్ష్యంగా శుక్రవారం రాత్రి ఇరు దేశాలు పరస్పర దాడులకు దిగాయి. ఈ క్రమంలో ఓ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీఖమేనీ నివాస సమీపం లోనూ వైమానిక దాడులు జరిగినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన విడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్గా మారాయి. టెహ్రాన్లోని మోనిరియాలో ఈ వైమానిక దాడులు జరిగాయి. అక్కడే ఖమేనీ నివాసంతో పాటు ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఉంది. ఈ క్రమంలోనే అక్కడ దాడులు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. స్థానిక మీడియా దీనికి సంబంధించిన విడియోను విడుదల చేసింది.



**మిలిటరీ చీఫ్గా అమీర్ హతామీ:** ఇదిలా ఉండగా ఇరాన్ మిలిటరీ చీఫ్గా అమీర్ హతామీని నియమించినట్లు ఖమేనీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో ఇరాన్ మిలిటరీ చీఫ్ మహమ్మద్ బాఘేరి మృతి చెందిన విషయం తెలిసిందే. 2013 నుంచి 2023 వరకు హతామీ దేశ రక్షణ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో గురువారం అర్ధరాత్రి నుంచి ఇరాన్పై ఇజ్రాయెల్ పెద్దఎత్తున దాడులకు దిగింది. ఈ దాడిలో టెహ్రాన్ పలు కీలకమైన మిలిటరీ అధికారులను, అణుశాస్త్రవేత్తలను కోల్పోయింది. దీనికి టెహ్రాన్ ప్రతిదాడులను కూడా చేసింది. టెల్అవీవ్ చేసిన దాడుల్లో 78 మంది ఇరాన్ పౌరులు మృతి చెందగా, 329 మంది గాయపడ్డారు.

# యేళ్లతరబడి చేసిన గూఢచర్యంతోనే విజయం

## అణుస్థావరాలు, శాస్త్రవేత్తల హత్యలపై ఇజ్రాయెల్ సైన్యం

**జెరూసెలెం, జూన్ 15:** ఇరాన్ అణు కార్యక్రమానికి చెందిన కీలక వ్యక్తులపై ఇజ్రాయెల్ ఏళ్ల తరబడి రహస్యంగా నిఘా పెట్టింది. డజన్ల కొద్దీ ఇంటెలిజెన్స్ పరిశోధకులు అత్యంత రహస్యంగా సాగించిన ఈ ఆపరేషన్లో భాగంగా, ఇరాన్ అణు శాస్త్రవేత్తలను ట్రాక్ చేసి, వారిలో తొమ్మిది మందిని హతమార్చినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) శనివారం ప్రకటించింది. ఇరాన్ అణు కార్యక్రమం లక్ష్యంగా శుక్రవారం తెల్లవారుజామున ప్రారంభించిన సైనిక చర్య తొలి దశలోనే ఈ కీలక విజయం సాధించినట్లు వెల్లడించింది. ఈ ఆపరేషన్ వివరాలను వెల్లడిస్తూ, ఇరాన్ అణు ఆశయాలకు ఇది చాలా పెద్ద దెబ్బ అని ఐడీఎఫ్ వివరించింది. హతమైన తొమ్మిది మంది శాస్త్రవేత్తలు ఇరాన్ అణుబాంబు తయారీలో అత్యంత కీలక పాత్ర పోషించారని,



చంపబడిన శాస్త్రవేత్తలు, నిపుణులు అందరూ ఇరాన్ అణు ప్రాజెక్టులో ముఖ్యమైన జ్ఞాన వనరులు. వీరికి అణ్వాయుధాల అభివృద్ధిలో దశాబ్దాల అనుభవం ఉందని సైన్యం తెలిపింది. ఈ దాడుల్లో మరణించిన వారిలో అణు ఇంజనీరింగ్ నిపుణుడు ఫెరీడూన్ అబ్బాసీ, భౌతిక శాస్త్రవేత్త మొహమ్మద్ మెహదీ తెహ్రాంచీ, రసాయన ఇంజనీరింగ్ నిపుణుడు అక్బర్ మొతలేబి జాదే, మెటీరియల్స్ ఇంజనీరింగ్ నిపుణుడు సయీద్ బర్జీ, భౌతిక శాస్త్రవేత్త అమీర్ హసన్ ఫఖాహీ, రియాక్టర్ ఫిజిక్స్ నిపుణుడు అబ్ద్ అల్హమీద్ మినౌషెహ్ర్, భౌతిక శాస్త్రవేత్త మన్సూర్ అస్గరీ, అణు ఇంజనీర్ అహ్మద్ రెజా జోల్ఫాఘరీ దర్యానీ, మెకానికల్ నిపుణుడు అలీ బఖౌయి కతిరిమీ ఉన్నట్లు గుర్తించారు. వీరిలో చాలా మంది, 2020లో హత్యకు గురైన ఇరాన్ అణు ప్రాజెక్టు పితామహుడుగా పరిగణించబడే దివంగత అణు శాస్త్రవేత్త మొహ్సెన్ ఫక్రిజాదేకు వీరంతా వారసులని ఐడీఎఫ్ పేర్కొంది. శుక్రవారం ఉదయం టెహ్రాన్పై జరిపిన వైమానిక దాడుల్లో ఈ శాస్త్రవేత్తలను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ఇదే దాడుల్లో ఆరుగురు ఉన్నత స్థాయి అధికారులతో సహా డజన్ల కొద్దీ సీనియర్ సైనిక కమాండర్లు కూడా మరణించినట్లు పేర్కొంది. ఇరాన్ అగ్రశ్రేణి అణు శాస్త్రవేత్తలపై ఏళ్ల తరబడి సాగించిన రహస్య గూఢచర్య సమాచార సేకరణ ఫలితంగానే ఈ దాడులు సాధ్యమయ్యాయని ఐడీఎఫ్ వెల్లడించింది. వర్గీకరించిన, రహస్య ఐడీఎఫ్ ప్రణాళికలో భాగంగా గత ఏడాది కాలంలో మరింత తీవ్రతరం చేసిన లోతైన ఇంటెలిజెన్స్ పరిశోధనల అనంతరమే ఈ శాస్త్రవేత్తల నిర్మూలన సాధ్యమైందని ఐడీఎఫ్ తెలిపింది. డజన్ల కొద్దీ ఇంటెలిజెన్స్ పరిశోధకులు ఇరాన్ అణు వ్యవస్థలోని కీలక వ్యక్తులను ట్రాక్ చేస్తూ సంవత్సరాల తరబడి ఈ రహస్య ఆపరేషన్పై పనిచేశారని పేర్కొంది.

# అసోంలో ఉద్రిక్తత

## ధుబ్రిలో కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు



**గువాహతి, జూన్ 15:** మతపరమైన ఉద్రిక్తతలు మరింతపెరగడంతో ధుబ్రి ప్రాంతంలో ఇప్పటి వరకూ 38 మందిని అరెస్టు చేసారని, పరిస్థితులను నియంత్రించేందుకు ఆప్రాంతంలో కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు కూడా జారీచేసామని అసోం ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మ చెప్పారు. ఇప్పటికే ఆజిల్లా సీనియర్ ఎస్పీ నవీన్సింగ్ను బదలీచేసామని, హైలా కండి ఎస్ఎస్పి లీనా డోలేను ఆయన స్థానంలో నియమించినట్లు చెప్పారు. గొడ్డుమాంసం తల కనిపించిన వివాదానికి సంబంధించి ధుబ్రిలో తీవ్ర స్థాయిలో మతవిద్వేషాలు పెరిగిపోయాయి. ఈద్ సందర్భంగా గొడ్డుమాంసం గోవధ జరిగిందన్న అనుమానాలతో ఘర్షణలు చెలరేగాయి. మరుసటిరోజే ఒక దేవాలయం ముందు గోవు తలను ఉంచడంపై ఘర్షణలు పైకిలేచాయి. ఈనెల 9వ తేదీనుంచి నిషేధపుటుత్తర్వులు అమలులో ఉన్నాయని, మరుసటిరోజు సడలించామని, శాంతిభద్రతలు కొంతమేర మెరుగుపడినట్లు చెప్పారు. ధుబ్రి పర్యటనలో శర్మ మాట్లాడుతూ ఎక్కడయినా సరే నిందితులు ఆందోళన కారులు మళ్లీ ఘర్షణలకు పాల్పడితే కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీచేసినట్లు చెప్పారు.

ధుబ్రిజిల్లా బంగ్లాదేశ్కు సరిహద్దులో ఉండటంతో ఘర్షణలకు ఎక్కువ అవకాశం ఉన్నట్లు చెపుతున్నారు. నబిన్ బంగ్లా పేరిట ఒక సంస్థ ఇప్పటికే జిల్లాలో పోస్టర్లు వేసిందని, ధుబ్రి జిల్లాను బంగ్లాదేశ్లో విలీనంచేయాలని డిమాండ్తో ఈ పోస్టర్లు వెలిసాయన్నారు.

# చైనా పర్యటనకు రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్



**న్యూఢిల్లీ,జూన్ 15:** చైనా భారత్ల మధ్య అన్ని రంగాల్లోను పరస్పర సహకారం మరింత పెంపొందించుకోవడంతోపాటు రక్షణరంగంలో మరింతగా బలపడేవిధంగా భారత్ ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులోభాగంగానే రక్షణ మంత్రి రాజ్నాథ్సింగ్ ఈనెల 24,25 తేదీల్లో చైనాలో పర్యటించనున్నారు. 2020లో తూర్పు లడక్లో తీవ్రస్థాయిలో జరిగిన సైనికప్రతిష్టంభన తర్వాత మొట్టమొదటిసారి ఉన్నతస్థాయి కేంద్ర మంత్రిత్వప్రతినిధి బృందం చైనాలో పర్యటిస్తోంది. షాంఘై సహకారసంస్థ రక్షణరంగ మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు రాజ్నాథ్సింగ్ వెలుతున్నారు. ఇందులో భాగంగానే చైనా రక్షణమంత్రి అడ్మిరల్ డాంగ్ఝున్తో చర్చలు జరుపుతారు. గతంలో రాజ్నాథ్ అడ్మిరల్ డాంగ్ను వియంటియేన్ లావో పిడిఆర్లో కలుసుకున్నారు. గత ఏడాది నవంబరులో ఆసియా రక్షణ మంత్రుల సమావేశంలో లావోపిడిఆర్లోనే వీరిమధ్య చర్చలుజరిగాయి. గత ఏడాది అక్టోబరులో ప్రధాని నరేంద్రమోడీ చైనా అధ్యక్షుడు జిన్పింగ్ల మధ్య జరిగిన అవగాహన భేటీ అనంతరం ఈ బంధం మరింత బలపడుతుందని రక్షణరంగ నిపుణులు పేర్కొంటున్నారు. విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ చైనా ఉపవిదేశాంగమంత్రి సన్ వీడాంగ్తో చర్చలుజరిపారు. రెండువైపులా కూడా ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టంచేసుకోవాలనే నిర్ణయాన్ని వెల్లడించారు. ప్రజామోద యోగ్యమైన సంబంధాలు మరింత పటిష్టంచేసుకోవాలని ఈ భేటీలోనే ఇరుదేశాలు నిర్ణయించాయి. ఇందుకు తోడు ఎస్సిఒ సదస్సుకు వెళుతున్న రాజ్నాథ్ పర్యటనతో ఈ బంధం మరింత బలపడుతుందని అంచనా.

# ఎయిర్ ఇండియా విమానాల్లో తనిఖీలు

## భద్రతా ఆడిట్ నిర్వహణకు ఆదేశం!

**న్యూఢిల్లీ, జూన్ 15:** గుజరాత్లోని అహ్మదాబాద్లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎయిరిండియా బోర్డు అప్రమత్తమైంది. ఎయిరిండియాకు చెందిన అన్ని విమానాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. విమాన ప్రమాదంలో 274 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో అంతర్గత ఆడిట్ నిర్వహించాలని ఎయిరిండియా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విమానాల కండిషన్, వాటి నిర్వహణ పద్ధతులు, ఇలా వివిధ శాఖలపై సమీక్ష కూడా చేయించడంపై ఎయిరిండియా చైర్మన్, సిఇఒ సిద్ధమయ్యారు. భద్రతా ఆడిట్ నిర్వహణకు ఎయిరిండియా బోర్డును ఆదేశించారని తెలుస్తోంది. అంతేకాకుండా ఈ ఘటనపై మరో విచారణ చేపట్టనుంది. ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచడం, వారికి సమగ్ర శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించడంపై దృష్టి పెట్టింది. విమాన ప్రమాదంపై అన్ని దర్యాప్తు సంస్థలకు సహకరిస్తామని ఎయిరిండియా పేర్కొంది. కాగా అహ్మదాబాద్లోని సర్దార్ వల్లభాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఫ్లయిట్ నెంబర్ ఎఐ-171 విమానం ఇటీవల కూలిపోయిన సంగతి తెలిసిందే. రన్వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘానినగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో 274 మంది మృతి చెందారు. అయితే ఈ ప్రమాదంపై స్వయంగా దర్యాప్తు చేపట్టేందుకు ఎయిరిండియా సిద్ధమైంది. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర తనిఖీలు చేపడుతోంది.

# మధ్యప్రదేశ్, రాజస్థాన్లలో ఎన్ఐఎ విస్తృత సోదాలు!

**న్యూఢిల్లీ,జూన్ 15:** మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్ఐఎ దాడులు ముమ్మరం చేసింది. నిషేధితసంస్థ హిజబ్ ఉత్ తహ్రీర్(హెచ్యుటి) కార్యకలాపాలు ముమ్మరంగా సాగిస్తున్నట్లు సమాచారం అందడంతో దాడులు ముమ్మరం చేసింది. అంతేకాకుండా ముస్లిం యువతను ఉగ్రవాదంవైపు మళ్లిస్తోందన్న ఆరోపణలున్నాయి. భోపాల్లోని రెండుప్రాంతాల్లోను, రాజస్థాన్లోని ఝులావార్లోను దాడులు నిర్వహించింది. దేశవ్యాప్తంగా ఇలాంటి ఉగ్రకార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థలను కట్టడిచేసే లక్ష్యంతోనే గతనెలలో కొన్ని అనుమానాస్పద సంస్థలపై కేసులు నమోదుచేసి దాడులు సోదాలు ప్రారంభించింది. భారత్లోప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని హింసద్వారా కూలదోయాలన్న బలమైన సిద్ధాంతంతో ఉగ్రవాదాన్ని విస్తృత ప్రచారం చేస్తున్న ఇలాంటి సంస్థలపైనే చర్యలు తీసుకునేందుకు ఎన్ఐఎకు ప్రత్యేక అధికారాలున్నాయి. షరియాలా అధ్వర్యంలోని ఇస్లామిక్ రాజ్య స్థాపన కావాలన్న ఉగ్రవాద సిద్ధాంతాలను సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో ఈ దాడులు జరుపుతున్నారు.

### ఇరాన్, ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో

# అంతర్జాతీయ విమానసర్వీసుల దారిమళ్లింపు

## సూచనలు జారీచేసిన ఇండిగో, ఎయిరిండియా

**న్యూఢిల్లీ,జూన్ 15:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య తీవ్రమవుతున్న ఉద్రిక్తతలు విమాన ప్రయాణాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా ఇరాన్ తన గగనతలాన్ని మూసివేయడంతో పొరుగున ఉన్న కొన్ని ప్రాంతాలలో కూడా విమాన రాకపోకలపై ఆంక్షలు విధించారు. ఈ పరిణామాల నేపథ్యంలో భారత్కు చెందిన ప్రముఖ విమానయాన సంస్థలు ఎయిర్ ఇండియా, ఇండిగో తమ ప్రయాణికుల కోసం కీలకమైన సూచనలు జారీ చేశాయి. ఇరాన్ సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేయడం, దానికి ప్రతిగా ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో దాడులకు దిగడంతో ఇరు దేశాల మధ్య సంఘర్షణ తీవ్రస్థాయికి చేరింది. ఫలితంగా ఇరాన్, ఇరాక్, జోర్డాన్, ఇజ్రాయెల్ మీదుగా ఉన్న గగనతలాలను మూసివేయాల్సి వచ్చింది. ఇది ఆసియా, యూరప్ మధ్య నడిచే కీలకమైన సుదూర విమాన మార్గాలను ప్రభావితం చేస్తోంది. దీంతో భారత్ నుంచి



పశ్చిమ దేశాలకు వెళ్లే విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ముఖ్యంగా అమెరికా, ఉత్తర అమెరికా, యూరప్ వెళ్లే పలు విమానాలను ఎయిర్ ఇండియా దారి మళ్లించింది. గగనతల మూసివేత కారణంగా భద్రతా పరమైన ఆందోళనలతో విమానాలను దారి మళ్లించడం లేదా అవి బయలుదేరిన ప్రాంతానికే తిరిగి వచ్చే అవకాశం ఉందని తెలిపింది. లండన్ హీత్రో నుంచి ముంబయి వస్తున్న విమానాన్ని వియన్నాకు మళ్లించినట్లు సమాచారం. మరోవైపు, ఇండిగో కూడా ప్రయాణికులకు ఒక సూచన జారీ చేసింది. విమానాల మార్గాలను సర్దుబాటు చేయడం వల్ల ప్రయాణ సమయం పెరగవచ్చని, కొన్ని విమానాలు ఆలస్యం కావచ్చని పేర్కొంది. ఈ పరిస్థితుల దృష్ట్యా ప్రయాణికులు ఎయిర్పోర్ట్కు బయలుదేరే ముందు తమ విమాన ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు విమానయాన సంస్థల వెబ్సైట్లు లేదా మొబైల్ యాప్లలో తనిఖీ చేసుకోవాలని రెండు సంస్థలూ కోరాయి. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని, అవసరమైనప్పుడు తదుపరి సూచనలను జారీ చేస్తామని అధికారులు తెలిపారు. ముఖ్యంగా మధ్యప్రాచ్యం మీదుగా భారత్ నుంచి యూరప్ వెళ్లే ప్రయాణికులపై విమానాల దారి మళ్లింపు, ప్రయాణ సమయం పెరగడం వంటివి గణనీయమైన ప్రభావాన్ని చూపనున్నాయి. ఉద్రిక్తతలు మరింత పెరిగితే, విమానయాన సంస్థలు, ప్రయాణికులు మరిన్ని అంతరాయాలకు సిద్ధంగా ఉండాల్సి వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

ఇరాన్ఇజ్రాయెల్ సంఘర్షణ విమాన ప్రయాణాలకు సవాళ్లను విసురుతుండగా ప్రయాణికుల భద్రతను నిర్ధారించడానికి ఎయిర్ ఇండియా, ఇండిగో ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాయి. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, తమ విమానయాన సంస్థల నుంచి వచ్చే తాజా సమాచారాన్ని గమనిస్తూ ఉండాలని సూచించాయి.

# ఎయిరిండియా పరిహారం రూ.25 లక్షలు

## ఒక్కో ప్రయాణీకుడి కుటుంబానికి తక్షణ చెల్లింపులు



**న్యూఢిల్లీ,జూన్ 15:** అహ్మదాబాద్లో కుప్పకూలిన బోయింగ్ 787 డ్రీమ్లైనర్ విమానంలో మృతులకు ఎయిరిండియా ప్రత్యేకించి 25 లక్షల రూపాయలు చొప్పున పరిహారం ప్రకటించింది. టాటాగ్రూప్ అందించే కోటిరూపాయల పరిహారానికి అదనంగా ఈ 25 లక్షలు చెల్లిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మొత్తం తక్షణ ఉపశమనంగా చేస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. దీనితో ఇపుడు ప్రతి ప్యాసింజర్కుటుంబం 1.25 కోట్లపరిహారానికి అర్హులు అవుతారు. అయితే అంతర్జాతీయంగా మాంట్రియల్ ఒప్పందం మేరకు ఎయిరిండియా టాటాసన్స్కానీ మొత్తం 1.8 కోట్లరూపాయలమేర పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. స్పెషల్డ్రాయింగ్రైట్స్ ప్రకారంచూస్తే ఒక్కో ఎస్ఇడిఆర్రూ.120 వంతున లెక్కిస్తారు. ఈపరిహారం మొత్తం మృతిచెందిన ప్రతి ప్రయాణీకుడి కుటుంబానికి చెల్లిస్తారు. టాటాగ్రూప్ ఒక్కో మృతునికి రూ.కోటిరూపాయలుచొప్పున ప్రకటించింది. పరిహారం మొత్తం ఇపుడు 400 కోట్లు దాటుతుంది. అంతర్జాతీయ మాంట్రియల్ ఒప్పందం నరపకారంచూస్తే ఎయిర్ఇండియా 377 కోట్లు చెల్లించాలి. క్రూసిబ్బందిని కూడా కలుపుకుంటే పరిహారం మొత్తం 412 కోట్లు దాటుతుందని అంచనాలు వెలువడుతున్నాయి. మృతుల కుటుంబాల ఆర్థిక అవసరాలకు అనుగుణంగా ముందు ఈ పరిహారం ఎలాంటి జాపనయంలేకుండా చెల్లిస్తారు. అడ్వాన్సు చెల్లింపులు 16వేల ఎస్డిఆర్లు లేదా 18 లక్షలకు తగ్గకుండా ఒక్కో ప్రయాణీకుడి కుటుంబానికి చెల్లిస్తారు. కొనుగోలు సమయంలో విమానం ధరలు 125 మిలియన్ డాలర్లనుంచి 175 మిలియన్ డాలర్లవరకూ ఉంటుంది. భారత కరెన్సీలో చూస్తే 1040 కోట్లనుంచి 1450 కోట్లవరకూ ఉంటుందని అంచనా. ఎయిర్ ఇండియా ప్రస్తుతం 30 డ్రీమ్లైనర్లను నడుపుతోంది. 2012 నాటి విమానాలనుంచి ఆధునిక వెర్షన్లవరకూ అన్నింటినీ నడుపుతున్నట్లు తేలింది. ఇపుడు విమానం పూర్తిగా ధ్వంసం కావడంతో సుమారు 130 మిలియన్ డాలర్లవరకూ నష్టం చేకూరింది. విమానం ఒక్కటే 80 మిలియన్ డాలర్లు అయితే ఆ విమానం కొనుగోలుకోసంచేసిన అప్పులు కూడా 50 మిలియన్ డాలర్లవరకూ ఉంటాయని బీమారంగ నిపుణులు చెపుతున్నారు.

**274కు పెరిగిన మృతులు:** ఎయిరిండియా బోయింగ్ డ్రీమ్లైనర్ప్రమాదంలో మృతుల సంఖ్య మొత్తంగా 274కి పెరిగింది. వీరిలో 241 మంది విమానప్రయాణీకులు సిబ్బంది కాగా, నివాస సముదాయంలోని ప్రజలు కొందరు మరణించారు. రెండురోజులక్రితం మధ్యాహ్నం 1.38 గంటలకు అహ్మదాబాద్నుంచి లండన్కు బయలుదేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్లైనర్ విమానం బిజె మెడికల్కళాశాల భవనంపై కూలిపోయిన సంగతి తెలిసిందే. దుర్ఘటన సమయంలో విమానంలో 230 మంది ప్రయాణీకులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో ఒక్కడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. 241మంది చనిపోయారు. విమానం కూలిన ప్రాంతంలోని బిజె వైద్యకళాశాల మెడికోల వసతిగృహాం సముదాయం ధ్వంసం అయింది. తొలుత 24 మంది మృతిచెందారు. ఇపుడు ఆసంఖ్య 33కి పెరిగింది. దీనితో ఈ దుర్ఘటనలో మొత్తం మృతుల సంఖ్య 274కి చేరింది.

# విమాన దుర్ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్న కేంద్రమంత్రి

## నా తండ్రి ప్రమాదంలోనే మరణించారు: రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ, జూన్ 15:** అహ్మదాబాద్లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌరవిమానయానశాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే అయిదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంతమంది



సభ్యులను బృందంలో చేరుస్తాం. ఘటనాస్థలిలో బ్లాక్బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుంది. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయిన తర్వాత తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించామని రామ్మో హన్ నాయుడు మీడియాకు తెలిపారు.

# మణిపూర్లో భారీగా ఆయుధాలు, సామాగ్రి రికవరీ

**ఇంపాల్,జూన్ 15:** మణిపూర్పోలీసులు, భద్రతా దళాలు సుమారుగా 300 తుపాకులు, భారీ ఎత్తున ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఇంపాల్ లోయలోని ఐదు జిల్లాల్లో ఏకకాలంలో జరిపిన దాడులు, తనిఖీల్లో భారీ ఎత్తున మందుగుండు సామగ్రి లభించింది. మొత్తం 328 తుపాకులు రికవరీచేసారు. వీటిలో ఎస్ఎల్ఆర్ 151, ఇన్సాస్65 తుపా కులు, ఇతరత్రా 73, కార్బైన్లుఐదు, ఎంపి5 రైఫిల్స్ రెండు, ఎల్ఎంజి12, ఎకె సిరీస్ రైఫిల్స్ ఆరు, ఆమోఘ్ రైఫిల్స్ రెండు,మోర్టార్ ఒకటి, పిస్టళ్లు ఆరు, బ్యారెల్స్ రెండు, ఎఆర్15 తుపాకి ఒకటి ఫ్లేర్గన్స్ రెండు ఉన్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర అదనపు డిజిపి లహరి దోర్జీ లాతో మాట్లాడుతూ ఇంటెలిజెన్స్సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి స్వాధీనం చేసుకోగలిగారన్నారు.

# ఉచిత ఆధార్ అప్డేట్ గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ,జూన్ 15:** ఆధార్ కార్డు వినియోగదారులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఉపశమనం కలిగించింది. ఆధార్ వివరాలను ఉచితంగా అప్డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును మరోసారి పొడిగించింది. ఈ ఉచిత సేవలకు వాస్తవానికి శనివారంతో గడువు ముగియాల్సి ఉండగా, దానిని మరో ఏడాది పాటు, అంటే 2026 జూన్ 14వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు యూఐడీఏఐ 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. ఆధార్ను అప్డేట్గా ఉంచేందుకు డాక్యుమెంట్లను ఉచితంగా అప్లోడ్ చేసుకునే అవకాశాన్ని మరోసారి కల్పిస్తున్నామని, దీనివల్ల లక్షలాది మందికి ప్రయోజనం చేకూరుతుందని యూఐడీఏఐ వెల్లడించింది. ఆధార్ కార్డులోని వివరాలను ఎప్పటికప్పుడు తాజాగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం గుర్తింపు ధృవీకరణ పత్రం (పీఓఐ), చిరునామా ధృవీకరణ పత్రం (పీఓఏ)లను ఆన్లైన్లో ఉచితంగా అప్లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తోంది. వివాహం, ఉన్నత చదువులు లేదా ఉద్యోగ రీత్యా నివాసం మారిన వారికి ఈ అవకాశం ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే, ఆధార్ కార్డు పొంది పదేళ్లు పూర్తయిన ప్రతి ఒక్కరూ తమ వివరాలను తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని యూఐడీఏఐ గతంలోనే స్పష్టం చేసింది. ఈ ఉచిత అప్డేట్ సేవలను 'మై ఆధార్' పోర్టల్ ద్వారా పొందవచ్చు. గతంలో ఆధార్ కేంద్రాలకు వెళ్లి వివరాలను మార్చుకోవాలంటే రూ. 50 రుసుము చెల్లించాల్సి ఉండేది. ఇప్పుడు ఆన్లైన్లో ఎటువంటి ఖర్చు లేకుండానే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. ముందుగా యూఐడీఏఐ అధికారిక వెబ్సైట్లోకి వెళ్లి, మీ ఆధార్ నంబర్తో లాగిన్ అవ్వాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేసి లాగిన్ అయిన తర్వాత, మీ ప్రస్తుత వివరాలు తెరపై కనిపిస్తాయి. వాటిని ఒకసారి సరిచూసుకుని, ఏవైనా మార్పులు ఉంటే వాటిని సరిచేయాలి. లేదా అన్నీ సరిగ్గా ఉంటే, ఆ వివరాలను ధృవీకరించి 'నెక్స్ట్' బటన్పై క్లిక్ చేయాలి. ఆ




తర్వాత, అవసరమైన డాక్యుమెంట్లను డ్రాప్డౌన్ జాబితా నుంచి ఎంచుకోవాలి. వాటి స్కాన్ చేసిన కాపీలను అప్లోడ్ చేసి, 'సబ్మిట్' బటన్పై క్లిక్ చేయాలి. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత మీకు 14 అంకెల 'అప్డేట్ రిక్వెస్ట్ నంబర్' (యూఆర్ఎన్) వస్తుంది. ఈ నంబర్తో మీ అప్లికేషన్ స్టేటస్ను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.

# వద్దనుకున్న సీటే కాపాడింది

## బోయింగ్ 11ఎ సీటుపై ఆసక్తికర చర్చ

**అహ్మదాబాద్,జూన్ 15:** సాధారణంగా విమాన ప్రయాణాల్లో సౌకర్యవంతమైన సీటు కోసం అదనంగా డబ్బు చెల్లించడానికి కూడా ప్రయాణికులు సిద్ధపడతారు. బోయింగ్ విమానాల్లో ప్రయాణించే చాలా మంది 11ఏ సీటును అంతగా ఇష్టపడరు. అయితే, అహ్మదాబాద్లో జరిగిన విమాన ప్రమాదం ఈ సీటుపై ఉన్న అభిప్రాయాన్ని పూర్తిగా మార్చేసింది. బోయింగ్ విమానాల్లో 11ఏ సీటును ఇష్టపడకపోవడానికి మూఢనమ్మకమేమీ కారణం కాదు ఈ సీటు విమానం బాడీకి పక్కనే ఉంటుంది కానీ విండో ఉండదు. సరిగ్గా దీని వెనక ఉండే 12ఏ సీటుకు విండో ఉంటుంది. బోయింగ్ 737, 787 వంటి విమానాల్లో క్యాబిన్ ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థకు సంబంధించిన డక్ట్ సరిగ్గా 11ఏ సీటు పక్కగా వెళ్తుంది. దీనివల్ల అక్కడ కిటికీ ఏర్పాటు చేయడానికి వీలుండదు. ఇది ఎమర్జెన్సీ మార్గం పక్కన ఉండే సీటే అయినప్పటికీ, ప్రయాణ సమయంలో చిన్న బ్యాగులను కాళ్ల దగ్గర ఉంచుకోవడానికి వీలుకాకపోవడం కూడా కొందరికి అసౌకర్యంగా అనిపిస్తుంది. వస్తువులు తీసుకోవడానికి పదేపదే లేచి నిలబడాల్సి వస్తుంది. అహ్మదాబాద్లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో ప్రయాణికులు అందరూ మరణించినా 11ఏ సీటులో కూర్చున్న బ్రిటన్ పౌరుడు విశ్వాస్ కుమార్ రమేశ్ మాత్రమే అద్భుత రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు. దీనిపై విమానయాన విశ్లేషకుడు గై లీచ్ అభిప్రాయం ప్రకారం ప్రమాద సమయంలో 11ఏ సీటు విమానం నుంచి బయటకు విసిరేయబడి ఉండవచ్చని, అందుకే రమేశ్కు తీవ్ర గాయాలు కాలేదన్నారు.

ఈ ఘటనతో ఒకప్పుడు ఎవరూ వద్దనుకున్న 11ఏ సీటు, ఇప్పుడు ఒక అదృ ష్టానికి ప్రతీకగా మారిందనే చర్చ మొదలైంది.

# 7,400కి పెరిగిన కరోనా కేసులు

## 24 గంటల్లోనే తొమ్మిది మంది మృతి

**న్యూఢిల్లీ, జూన్ 15:** దేశంలో కరోనా కేసులు మళ్లీపెరిగిపోతున్నాయి. దేశ వ్యాప్తంగా ఇప్పటివరకూ 7400 మందికి వైరస్ పాజిటివ్ నిర్ధారణ అయింది. 24 గంటల్లోనే 249 కొత్తకేసులు నమోదయ్యాయి. అలాగే తొమ్మిది



మంది మృతి చెందారు. జనవరి నుంచి ఇప్పటి వరకూ భారత్‌లో 11,967 కేసులు నమోదు అయ్యాయి. అలాగే మొత్తం మరణాలు కూడా 87 నమోద యినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది. కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోనే కొవిడ్ వైరస్ కారణంగానే మృతి చెందినట్లు తేలింది. కొవిడ్‌తోపాటే ఇతరత్రా శారీరక రుగ్మతలు కూడా ఉన్నాయని, వయోభారం కూడా ఇందుకు తోడవుతున్నట్లు కేంద్రం వెల్లడించింది. దేశంలో పెరుగుతున్న కొవిడ్‌కేసులు దృష్ట్యా ప్రజలు కరోనా ప్రామాణికాలు పాటించాలని ఆదేశాలు జారీచేసారు. మాస్కుల ధారణ తప్పనిసరి చేస్తున్నట్లు వెల్లడించింది.

# సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు

## కెటిఆర్‌పై సైబర్‌క్రైం పిఎస్‌లో కేసు నమోదు

**హైదరాబాద్, జూన్ 15(జర్నలిస్ట్‌ఫైల్):** సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు ఆయన ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించిన అభియోగాలకు సంబంధించి మాజీ మంత్రి కెటిఆర్‌పై హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో శనివారం నాడు కేసు నమోదయ్యింది. కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌సి బల్మూరి వెంకట్ చేసిన ఫిర్యాదు మేరకు కెటిఆర్‌పై బిఎన్‌ఎస్ సెక్షన్ 353 (2), 352 కింద కేసు నమోదు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి జస్టిస్ ఘోష్ కమిషన్ ఎదుట కెసిఆర్ హాజరైన సమయంలో సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కెటిఆర్ మీడియా సమావేశంలో అసభ్యకరంగా వ్యాఖ్యలు చేయడం సరికా దని ఆయన తెలిపారు. కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి, శాంతికి భంగం కలిగించే ప్రమాదం వుందని బల్మూరి వెంకట్ తన ఫిర్యాదులో తెలిపారు. తన ఫిర్యాదుకు బలం చేకూరేలా సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులను వెంకట్ ఆధారాలుగా పోలీసులకు సమర్పించారు.

# నూనె శ్రీధర్‌ను కస్టడీ కోరుతూ కోర్టులో ఎసిబి పిటిషన్

**హైదరాబాద్, జూన్ 15(జర్నలిస్ట్‌ఫైల్):** ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అరెస్టయిన నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌ను కస్టడీలోకి తీసుకుని విచారించాలని ఎసిబి అధికారులు నిర్ణయించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నీటి పారుదల శాఖలో పనిచేస్తున్న శ్రీధర్ వద్ద 200 కోట్ల రూపాయలకుపైగా ఆస్తులు లభించడం తెలిసిందే. హైదరాబాద్ సహా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇతనికి స్థిరచరాస్తులతోపాటు భారీగా నగలు ఉండడం ఎసిబి అధికారులను షాక్‌కు గురిచేసింది. ఈ కేసులో శ్రీధర్‌ను అరెస్టు చేసి నిబంధనల మేరకు రిమాండుకు పంపిన ఎసిబి అధికారులు అత ని గోల్‌మాల్ వ్యవహారాలపై మరింత లోతుగా విచారించేందుకు వీలుగా వారం రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఎసిబి కోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు నిర్ణయించారు. సోమవారం ఈ పిటిషన్ దాఖలుచేసే వీలుంది.

# రూ. 4 వేల కోట్ల రుణానికి ఇండెంట్

## 17న సెక్యూరిటీ బాండ్ల వేలంలో సేకరణ

**హైదరాబాద్, జూన్ 15(జర్నలిస్ట్‌ఫైల్):** తెలంగాణ ప్రభుత్వం మరో రూ.4,000 కోట్ల రుణాన్ని సమీకరించేందుకు ఇండెంట్ పెట్టింది. రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో ఈ నెల 17న నిర్వహించే బహిరంగ వేలంలో అప్పు తీసుకునేందుకు ఇండెంట్ పెట్టింది. ఇందుకు గాను నాలుగు ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. వీటిలో 33 ఏండ్ల కాలానికి రూ.1,000 కోట్లు, 34 ఏండ్ల కాలానికి మరో రూ.1,000 కోట్లు, 35 ఏండ్ల కాలానికి ఇంకో రూ.1,000 కోట్లు, 36 ఏండ్ల కాల పరిమితితో మరోసారి రూ.1000 కోట్లు తీసుకుంటామని తెలంగాణ ప్రభుత్వం సెక్యూరిటీ బాండ్లు పెట్టినట్టు రిజర్వు బ్యాంకు వెల్లడించింది. ఇక ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఏప్రిల్ నుండి జూన్ నెలాఖరు వరకూ రూ.14 వేల కోట్ల రుణం కోసం రిజర్వ్ బ్యాంక్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించింది. కాగా ఈ ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ రుణాల కింద రూ.64,539 కోట్లు సమీకరిస్తామని 2025-26 వార్షిక అంచనా బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రతిపాదించింది.

# ప్రశాంతంగా ముగిసిన పిఇ సెట్ ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు

## 11 నుంచి 14 వరకు కొనసాగిన టెస్ట్‌లు

## 2,608 మందికిగాను 1,752 మంది హాజరు

**హైదరాబాద్, జూన్ 15(జర్నలిస్ట్‌ఫైల్):** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో బిపిఇడి, డిపిఇడి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పిజికల్ ఎడ్యుకేషన్(పిఈ) సెట్-2025కి సంబంధించిన ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 11 నుంచి 14 వరకు నిర్వహించినట్టు పిఈ సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్ఎస్ దిలీప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలను ఈ నెల 11 నుంచి 14 వరకు మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించినట్టు తెలిపారు. 11న 732 మందికిగాను 517 మంది హాజరయ్యారని అలాగే 12న 775 మందిగాను 515 మంది, 13న 535 మందిగానూ 323 మంది, చివరి రోజైన 14న 566 మందికిగానూ 397 మంది హాజరయ్యారు. మొత్తంగా 1507 మంది పురుషులకు గానూ 1032 మంది పరీక్షలకి హాజరుకాగా.. 1101 మంది మహిళలకు గానూ 720 మంది హాజరయ్యారు. పిఈ సెట్‌లో 2608 మంది ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలకు హాజరు కావల్సి ఉండగా.. 1752 మంది హాజరయ్యారు.

# అంతరిక్ష శక్తిగా ఎదిగిన భారత్

## వాయుసేన అత్యున్నత సామర్థ్యానికి 'సిందూర్' నిదర్శనం

## ఎయిర్ చీఫ్‌మార్షల్ ఎపి సింగ్

## దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో అట్టహాసంగా గ్రాడ్యుయేషన్ పెరేడ్



గౌరవవందనం స్వీకరిస్తున్న ఎయిర్ చీఫ్‌మార్షల్ ఎపి సింగ్

**హైదరాబాద్ (అల్వాల్), జూన్ 15(జర్నలిస్ట్‌ఫైల్):** ఆపరేషన్ సిందూర్ సజీవ సాక్ష్యమని భారతయ వాయుసేన చీఫ్ ఎయిర్‌మార్షల్ ఎపి సింగ్ శత్రువుపై కచ్చితమైన నిర్ణ యాత్మక దాడులకు పేర్కొన్నారు. సాంకేతికతతో కూడా వైమానిక యుద్ధంలో పూర్తిస్థాయిలో పైచేయి సాధించామని తెలిపారు. భవిష్యత్తు యుద్ధాల తీరుతెన్నులను విశ్లేషించుకుని ఆ దిశగా యువ అధికా రులు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం నగర శివారు దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమిలో జరిగిన గ్రాడ్యుయేషన్ పెరేడ్‌కు వాయు చీఫ్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. శిక్షణ పూర్తిచేసుకున్న 254 మంది ఫ్లైట్ కేడెట్స్ నుంచి ఆయన గౌరవవందన స్వీకరించి వింగ్స్ ప్రదానం చేశారు. వాయుసేనతోపాటుగా ఇండియన్ నేవీ, కోస్ట్‌గార్డ్ విభాగాలకు చెందిన అధికా రులు శిక్షణ పూర్తి చేశారు. వాయుసేన చీఫ్ ట్రెనింగ్ కమాండెంట్ ఎయిర్ మార్షల్ తేజిందర్‌సింగ్ యువ అధికారులుచే ప్రతిజ్ఞ చేయించారు, శిక్షణలో అసాధారణ ప్రతిభ కనపరిచిన ఫ్లయింగ్ విభాగానికి చెందిన ఫ్లయింగ్ రోహన్ కృష్ణమూర్తి రాష్ట్రపతి ఫ్లాక్‌తోపాటుగా స్వోర్డ్ ఆఫ్ హానర్‌ను అందుకున్నారు. పెరేడ్ సందర్భంగా నిర్వహించిన కవాతు, వైమానిక విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన సిడబ్ల్యుసి బృందం

**హైదరాబాద్, జూన్ 15(జర్నలిస్ట్‌ఫైల్):** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతాన్ని శనివారం కేంద్ర జలసంఘం బృందం సందర్శించింది. జలసంఘం సభ్యుడు యోగేష్ పైథాంకర్ చీఫ్ ఇంజనీర్ హెచ్ ఎస్ సెనేగర్, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ చీఫ్ ఇంజనీర్ రమేష్ కుమార్లతో కూడిన బృందం ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతన్న తీరును పరిశీలించారు. పోలవరం ప్రాజెక్ట్ లో జరుగుతున్న దయాఫ్రమ్ వాల్, బట్రస్ డామ్, గ్యాప్ 1 పనులు, ఎగువ, దిగువ కాఫర్ డామ్, స్పిల్ వే నిర్మాణం డిపిఆర్‌కు అనుగుణంగా జరుగుతున్నాయా లేదా అనే అంశాలను వారు మదింపు చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించడం వంటి అంశాలపై కూడా వారు క్షేత్రస్థాయి ఇంజనీర్లతో చర్చించారు. బట్రస్ డామ్, డయాఫ్రమ్ వాల్ నిర్మాణ తీరు గురించి జలవనరుల శాఖ అధికారులు కేంద్ర బృందానికి వివరించారు. నిర్దేశిత లక్ష్యం మేరకు ప్రాజెక్టు పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని అధికారులను వారు కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనులు చేస్తున్నాయని జలవరుల శాఖ అధికారులు వివరించారు. ఈ బృందం వెంట పోలవరం ఇఎన్‌సి కె నరసింహమూర్తి, ఈఈలు డి శ్రీనివాస్, కె బాలకృష్ణ, డిఈలు అనీల్ కుమార్, శ్రీరాం పటేల్, మల్లికార్జున్, ఏఈఈలు అనీల్ కుమార్, పద్మ కుమార్, సురేష్, అరుణ్, కుమారస్వామి, పోలవరం ప్రాజెక్టు ఎం ఈ ఐ ఎల్ జిఎం గంగాధర్, డిజిఎం మురళి పమ్మి, పాండే, వెంకటేష్ ఉన్నారు.

# మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** తెలంగాణలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) ప్రచారం చేయాలని నిర్ణయించింది. మాదకద్రవ్యాల రహిత తెలంగాణను సృష్టించేదిశగా జరుగుతున్న కార్యక్రమంలో అసోసియేషన్ భాగస్వామ్యమైంది. ఇప్పటకే ఈ మాదకద్రవ్యాల ముప్పును ఎదుర్కోవడానికి ఆపరేషన్ సంకల్ప్ ప్రారంభించబడింది. ఈ ఆపరేషన్ సంకల్ప్‌లో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ భాగస్వామ్యమవుతోంది. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్, సివిల్ ఫోర్స్ ట్రస్ట్‌లతో కలిసి తెలంగాణ యాంటీనార్కోటిక్స్ బ్యూరో కలిసి ఇటీవలే అధికారి కంగా ఆపరేషన్ సంకల్ప్‌ను ప్రారంభించింది. మాదకద్రవ్యాల వియోగాన్ని ఎదుర్కోవడానికి యువతలో అవగాహనను వ్యాప్తి చేయడానికి రాష్ట్రం చేస్తున్న యత్నాల్లో అసోసియేషన్ తన వంతు సహకారాన్ని అందించనుంది.

# ఎయిరిండియా చరిత్రలోనే అత్యంత విషాదకర దుర్ఘటన

## టాటా సన్స్, ఎయిరిండియా చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్



**అహ్మదాబాద్, జూన్ 15:** అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ ప్రమాదం టాటాస్ చరిత్రలోనే అత్యంత ఘోరమైన దుర్ఘటన అని టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేకరన్ ప్రకటించారు. ఈ క్షణంలో మేం అనుభవిస్తున్న దుఃఖాన్ని మాటల్లో వర్ణించలేమని ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు, గాయపడిన వారికి మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు, వారి కుటుంబాలకు తమ గ్రూప్ అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. మేము ఈ గ్రూప్‌ను నమ్మకం, బాధ్యత పునాదులపై నిర్మించాం. ఇది చాలా కష్టమైన సమయం. కానీ, మా బాధ్యతగా బాధితులకు సహాయం చేయడం నుంచి మేం వెనక్కి తగ్గేది లేదు. ఈ నష్టాన్ని మేం భరిస్తాం. దీన్ని మేం ఎప్పటికీ మర్చిపోమని చంద్రశేఖరన్ స్పష్టం చేశారు. తక్షణ సహాయ చర్యగా మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని టాటా గ్రూప్ ప్రకటించింది. ప్రమాదంలో ప్రాణాలతో బయటపడిన వారి వైద్య ఖర్చులను కూడా కంపెనీయే భరించనుంది. అలాగే ప్రమాదం వల్ల ధ్వంసం అయిన బీజే మెడికల్ కాలేజీలోని హాస్టల్ పునర్నిర్మాణానికి కూడా సహాయం అందించనున్నట్లు తెలిపింది. వాస్తవాలు నిర్ధారించుకున్న తర్వాత ఈ విషాదం ఎలా జరిగిందనే దానిపై మేం పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తాం. ఎంతో మంది నమ్మకాన్ని చూరగొన్న గ్రూప్‌గా, ఎయిర్ ఇండియాను స్వాధీనం చేసుకున్నప్పుడు ప్రయాణికుల భద్రతకు భరోసా ఇవ్వడమే మా ప్రథమ ప్రాధాన్యత. అందులో ఎలాంటి రాజీ లేదని చంద్రశేఖరన్ తెలిపారు. ఈ ప్రమాదం నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతపై విస్తృత తనిఖీలకు ఆదేశించింది. బాధిత కుటుంబాలకు సమాచారం అందించడానికి, సహాయం చేయదానికి ఎమర్జెన్సీ హాట్‌లైన్‌లు, సహాయక బృందాలను ఏర్పాటు చేసినట్లు టాటా గ్రూప్ వెల్లడించింది. దర్యాప్తు కొనసాగుతున్న తరుణంలో సంక్షోభ నిర్వహణలో కారుణ్యం, పారదర్శకతలకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేసింది.

# పాలస్తీనాపై ఇజ్రాయెల్ మారణహోమాన్ని వెంటనే ఆపాలి

## 19న పాలస్తీనా సంఘీభావ దినోత్సవం: వామపక్ష పార్టీల నిర్ణయం

**హైదరాబాద్, జూన్ 15(జర్నలిస్ట్‌ఫైల్):** పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణ హోమాన్ని ఆపాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ నెల 19న పాలస్తీనా సంఘీభావ దినోత్సవాన్ని నిర్వహిం చాలని వామపక్ష పార్టీలు నిర్ణ యించాయి. శనివారం సిపిఎం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర వామపక్ష పార్టీలు సమావేశమయ్యాయి. ఈ సమావేశానికి సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అధ్యక్షత వహించగా.. సిపిఐ నుండి పశ్య పద్మ, సిపిఎం నుండి జూలకంటి రంగారెడ్డి, సిపిఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ వేములపల్లి వెంకట్రామయ్య, గోవర్దన్, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రమేష్‌రాజా, ఎస్‌యుసిఐ (సి) మురహరి పాల్గొన్నారు. సమావేశంలో ఏకగ్రీవంగా చేసిన తీర్మానాన్ని వామపక్ష పార్టీలు మీడియాకు ప్రకటన రూపంలో విడుదల చేశాయి. గత 20 నెలలుగా గాజాలో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ నిరంతర బాంబు, వైమానిక దాడులకు పాల్పడుతూ, మారణహోమాన్ని సృష్టిస్తూ యుద్ధానికి పూనుకున్నదని వామపక్షాలు మండిపడ్డాయి. ఇప్పటికే దాదాపు 50వేల మంది మరణించారని ఆవేదన వ్యక్తం చేశాయి. మౌలిక సదు పాయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, మహిళలు, పిల్లలు, శరణార్థుల ఆశ్ర యాలను లక్ష్యంగా చేసుకుని వేలాది మందిని పొట్టన పెట్టుకుంటున్నదని.. కనీసం ఆహారాన్ని అందించడానికి కూడా ఆటంకాలు కల్పిస్తుందని మండిపడ్డాయి. ఐక్యరాజ్య సమితితో పాటు, ప్రపంచ వ్యాపితంగా ఈ దుశ్చర్యను వ్యతిరేకిస్తున్నా, అమెరికా దాని కొన్ని మిత్రదేశాల మద్దతుతో ఇజ్రాయిల్ దాడులను కొనసాగిస్తుందని.. దాంతోపాటు ఇటీవల ఇరాన్‌పై కూడా యుద్ధాన్ని ప్రకటించి బీభత్సం సృష్టించిందని విమర్శించాయి.
అంతర్జాతీయ చట్టం, మానవహక్కులు కాలరాస్తూ.. సృష్టిస్తున్న దురహంకార మారణ హోమ యుద్ధాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని తెలి పాయి. భారత ప్రభుత్వం పాలస్తీనా ప్రజలకు అండగా నిలవాలని, ఇజ్రా యెల్‌తో అన్ని సైనిక, భద్రతా సహకారాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశాయి. పాలస్తీనాకు సంఘీభావంగా కార్యక్రమాలు నిర్వహించాలని అఖిలభారత వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ పిలుపు మేరకు వామ పక్ష పార్టీలు, ప్రపంచశాంతిని కోరుకునే ప్రజాస్వామ్య, లౌకిక శక్తుల పిలుపు మేరకు దేశవ్యాపితంగా ఈ నెల 19న రాష్ట్రవ్యాప్తంగా సంఘీభావంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని శనివారం నిర్వ హించిన వామపక్ష పార్టీల సమావేశం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాతంత్రవాదులు పెద్దఎత్తున పాల్గొని మద్దతు తెలియజేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

# బహిరంగ ప్రదేశాల్లో ఫ్రీ వైఫై వాడడంపై పోలీసు హెచ్చరిక

## జాగ్రత్తలు తీసుకోకుంటే వ్యక్తిగత వివరాలు చోరీ

**హైదరాబాద్, జూన్ 15(జర్నలిస్ట్‌ఫైల్):** బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లతో పాటు అనేక బహిరంగ ప్రదేశాలలో ఉచితంగా లభించే వైఫైని ప్రజలు ఎక్కువగా వాడుతుండడంపై తెలంగాణ పోలీసు శాఖ హెచ్చరికలు చేసింది. బహిరంగ ప్రదేశాలలో లభించే వైఫై వల్ల ప్రయోజనాలతో పాటు నష్టాలు కూడా వున్నాయని టి.పోలీ సు విభాగం పేర్కొంది. ఈ మేరకు శనివారం నాడు ఒక వీడియో విడుదల చేసిన పోలీసు శాఖ బహిరంగ ప్రదేశాలలో ఉచితంగా లభించే వైఫై వాడే సమయం లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లేకుంటే సైబర్ నేరగాళ్లు వ్యక్తిగత వివరాలు తస్కరించే ప్రమాదం వుందని వెల్లడించింది. ఫ్రీ వైఫై నెట్‌వర్క్‌తో ఆన్లైన్ పేమె ంట్స్ చేయొద్దని పోలీసు శాఖ సూచించింది. జాగ్రత్తలు తీసుకోకుంటే లాగిన్ వివరాలతో పాటు బ్యాంక్ ఖాతా సమాచారం వంటి సున్నితమైన డేటా కోల్పోయే ప్రమాదం వుందని హెచ్చరించింది. ఇటీవల దేశవ్యాప్తంగా పలుచోట్ల సైబర్ నేరగాళ్లు ఫ్రీ వైఫై కేంద్రాల వద్ద కొందరి డేటా చోరీ చేసినట్లు ఫిర్యాదులు అందాయని టి.పోలీసు శాఖ పేర్కొంది.




# డ్రగ్ టెస్ట్ విషయంలో సిఎం చాలెంజ్‌పై కెటిఆర్ వెనక్కి ఎందుకెళ్లాడు?

## భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరబాద్,జూన్ 15(జర్నలిస్ట్‌ఫైల్):** డ్రగ్స్ కేసులో డ్రగ్ టెస్ట్ చేసుకోమని రేవంత్‌రెడ్డి ఆ రోజు ఛాలెంజ్ విసిరితే కేటిఆర్ ఎందుకు వెనక్కి పోయిండు అని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. గాంధీభవన్‌లో శనివారం విలేఖరులతో మాట్లాడుతూ ట్విటర్ టిల్లు కేటిఆర్ కు ఇంగ్లీష్ ఫుల్, సబ్జెక్ట్ నిల్ అని ఎద్దేవా చేశారు. ఫార్ములా ఇ-కార్ రేసులో నోటీసులు ఇవ్వ డంతో ఫ్రస్టేషన్‌తో లై డిటెక్టర్ చేయించుకుందామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఛాలెంజ్ చేస్తున్నాడని అన్నారు. మీరు లై డిటెక్టర్ పెట్టుకుంటే కోర్టులు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ ఓవర్ యాక్షన్ తోనే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని విమర్శించారు. ఇ-కార్ రేసులో పాలనా అనుమ తులు లేకుండా 44 కోట్లు ఎట్లా తరలించారు అని ఎసిబి కెటిఆర్‌ను అడుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలు విచారణ చేయడం తప్పా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్‌ది కక్షసాధింపు రాజకీయాలు అని కేటిఆర్ అంటున్నారు కాంగ్రెస్ అలాంటి అనైతికంగా వ్యవహరించదు మాది ప్రజా పాలన అన్నారు. మొన్న మా నాన్న చుట్టూ దెయ్యాలు ఉన్నాయన్న కవితనే తెలిపిందని మీ పాలన అలాంటి రుగ్మతలు ఉండేవని గుర్తుచేశారు. దేవాలయం లాంటి అసెంబ్లీకి ప్రతిపక్ష నాయకుడుగా రావాలనే ఆలోచన లేదని ప్రతిపక్షనే బాధ్యతలు మరిచారని ఆయన అన్నారు.

# మేడిగడ్డ ఎంపిక ముమ్మాటికి రాజకీయ నిర్ణయమే

## మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, జూన్ 15(జర్నలిస్ట్‌ఫైల్):** తుమ్మిడి హట్టికి బదులుగా మేడిగడ్డ ఎంపిక చేయడమే ముమ్మాటికి రాజకీయ నిర్ణయమే, ప్రజల్ని మోసం చేసినవారిని వదిలిపెట్టేది లేదని మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పిసి ఘోష్ కమిషన్ విచారణ పూర్తయినట్టు వార్తలు వచ్చాయని, కమిషన్ కాలపరిమితి పొడిగింపుల అనంతరం తుది విచారణ పూర్తయిందని, నివేదిక త్వరలో ప్రభుత్వానికి అందించబోతున్నట్టు ప్రకటించారని అన్నారు. ఈ తుది విచారణలో పాల్గొన్న వారంతా "క్యాబినెట్ నిర్ణయమే" అంటుండటం గమనార్హం. సాంకేతిక విషయాలు తమకు తెలియవని, నిపుణుల సూచనల ప్రకారమే జరిగిందని పేర్కొన్నారు. ఇది పూర్తిగా క్యాబినెట్ ఉపసంఘం తీసుకున్న నిర్ణయం ఆధారంగా జరిగిందన్న వాదన వల్ల తప్పిదానికి బాధ్యత ఎవరిదన్నది ప్రజలకు స్పష్టంగా తెలియకుండానే మిగిలిపోతుందని అన్నారు. మధ్య మధ్యలో సిడబ్ల్యూసి పేరు ఎత్తుతూ తప్పించుకోవడానికి కబుర్లు చెప్పినట్టు కనిపిస్తుందని అన్నారు. చేసిన తప్పును అంగీకరించి ప్రజల ముందు బహిరంగంగా నివేదించి ఉంటే నైతికత కలిగిన నాయకత్వంగా గుర్తింపు పొందేది. కానీ 'అనారోగ్యం' అనే కారణంతో బహిరంగ విచారణకు రావడం మానుకుంటూ, ఏకాంతంగా మాట్లాడతాను అని చెప్పిన తీరు ప్రజల్లో అనుమానాలకే దారి తీస్తుందని అన్నారు. ఈ దశలో అసలు ఎవరు ఏం చెప్పాలనుకుంటున్నారు? ఏమి దాచాలనుకుంటున్నారు? కాళేశ్వరం పనులు ప్రారంభమైనప్పటి నుంచే సిఏజి వార్షిక నివేదికల ద్వారా ఈ ప్రాజెక్టు ఫీజబుల్ కాదని, వ్యయప్రయోజన సంబంధం లేదు అని, కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరించారని స్పష్టంగా పేర్కొంటూ వచ్చిందని అన్నారు.

# సింగరేణిలో ప్రతీ అడుగు పచ్చదనం

## సంస్థ సిఎండి బలరామ్

**హైదరాబాద్, జూన్ 15(జర్నలిస్ట్‌ఫైల్):** వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సింగరేణిలో ప్రతీ అడుగు పచ్చదనం నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు ఆ సంస్థ సిఎండి ఎన్ బలరామ్ తెలిపారు. హైదరాబాద్‌లోని సంస్థ ప్రధానకార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 675 హెక్టార్లలో 45 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. నీటి బిందువు జలసింధువులో భాగంగా 62 మినీ చెరువుల నిర్మాణంలో ఇప్పటికే 60 చెరువులు పూర్తయ్యాయని, మిగిలిన చెరువులు కూడా మరో వారం లోపు పూర్తి చేయాలన్నారు. సింగరేణి వ్యాప్తంగా సమీప గ్రామాల్లో 43 చెరువుల్లో మట్టి పూడికలు తీయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. వీటిలో ఇప్పటికి కేవలం నాలుగు మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన వాటిపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే నాణ్యమైన బొగ్గు అందించడం కోసం ఇకపై సింగరేణి సంస్థ నుండి జి 14, జి 15 గ్రేడు గల బొగ్గు రవాణాను పూర్తిగా నిలిపివేయాలని, దానికి బదులు జి 13 గ్రేడ్ బొగ్గును సరఫరా చేయటానికి తగు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. చిన్న తరహా పరిశ్రమల సౌకర్యం కోసం హైదరాబాద్‌కు సమీపంలో ఒక బొగ్గు విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు.

# నీట్-2025 ఫలితాల్లో రికార్డులతో కొనసాగిన నారాయణ విజయపరంపర!

## తెలుగు రాష్ట్రాల్లో 1 ర్యాంక్(ఓపెన్ కేటగిరీ)నారాయణ క్లాస్‌రూమ్ విద్యార్థిదే!

## ఆల్ కేటగిరిలో టాప్ 10లోపు 8 ర్యాంకులు నారాయణవే!




**హైదరాబాద్,జూన్ 15:** వైద్యవిద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్-2025 ఆలిండియా ఆల్ కేటగిరీలలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో మృణాల్ కిషోర్ ఝా(హెచ్‌టి నెం. 2313103182) 4వ ర్యాంక్, కేశవ్ మిట్టల్(హెచ్‌టినెం. 250410409767) 7వ ర్యాంక్, సౌమ్యశర్మ (హెచ్‌టి నెం. 250410231562) 14వ ర్యాంక్, కె.జీవన్ సాయికుమార్(హెచ్‌టినెం.250410773906) 18వ ర్యాంక్, రూపయన్ పాల్ (హెచ్‌టినెం. 250410013768) 20వ ర్యాంక్‌తో సంచలన విజయం అందుకున్నారు.
వీటితోపాటు 35,47,49,59, 66,70, 71,73,75,77,80,87,93,94,95 వంటి 100 లోపు22 ర్యాంకులు, 1000లోపు 85 ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో 1,2,3,3,4,4,7,10 వంటి 10 లోపు 8 ర్యాంకులు,100 లోపు 65 ర్యాంకులు,1000 లోపు 216 ర్యాంకులు సాధింపజేసే సరికొత్త రికార్డు నెలకొల్పి ఆలిండియా అగ్రగామిగా నిలిచిందని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్స్ డా.సి.సింధూర నారాయణ,పి.శరణి నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా.పి.సింధూర నారాయణ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఓపెన్ కేటగిరీల్లో ఫస్ట్ ర్యాంక్ సాధించటం తెలుగు వారికి ఎంతో గర్వకారణమన్నారు.

విశిష్టమైన ప్రణాళికలతో రూపొందించిన స్టార్ సీఓ బ్యాచ్,ఎస్-40 ప్రోగ్రామ్‌ల ద్వారా మాత్రమే టాప్ ర్యాంకుల సాధన నిరంతరాయంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. సీబీఎస్‌ఈ సిలబస్ ఆధారంగా చేసుకుని నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష కోసం అత్యంత వినూత్న విద్యాప్రణాళిక వలనే ఈ టాప్ ర్యాంకులు సాధించగలిగామని తెలిపారు. సీబీఎస్‌ఈ బయాలజీ సబ్జెక్టులో తెలుగు విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి లోనుకాకుండా,ఫిజిక్స్ కెమిస్ట్రీలలో సిబీఎస్‌ఈ వారు తాయరు చేసే ప్రశ్నా పత్రాలకు అనుగుణంగా అకడమిక్ ప్రోగ్రామ్‌ను తయారు చేసి కాన్సెప్ట్స్ బేస్డ్ విద్యావిధానాన్ని పరిగణనలోకి తీసుకోవటం వలనే అత్యధిక సంఖ్యలో టాప్ ర్యాంకులు సాధించగలిగామని ఈ సందర్భంగా చెప్పారు.

శరణినారాయణ మాట్లాడుతూ జాతీయ స్థాయి నీట్‌లో నారాయణ జైత్రయాత్ర నిర్విరామంగా కొనసాగుతోందని ఆనందం వ్యక్తం చేశారు. గత 46 సంవత్సరాలుగా పోటీ పరీక్షలన్నింటా విజయ ప్రస్థానాన్ని నారాయణ విద్యాసంస్థదే అని గుర్తు చేశారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు,తల్లిదండ్రులకు,అధ్యాపకులకు ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ పునీత్ కొత్తప అభినందనలు తెలియజేశారు.

# గృహారుణాల వడ్డీరేట్లు సవరించిన ఎస్‌బిఐ!

**న్యూఢిల్లీ, జూన్ 15:** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్ బ్యాంకు రుణగ్రహీతలకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఆర్బీఐ రెపోరేటును తగ్గించిననేపత్యంలో హోమ్‌లోన్‌లపై వడ్డీని తగ్గించింది. బాహ్య బెంచ్‌మార్క్ ఆధారిత లెండింగ్‌రేట్(ఇబిఎల్‌ఆర్)రేటులో 50 బేసిస్‌పాయింట్లమేర కోతపెట్టింది. సవరించిన వడ్డీరేట్లు జూన్ 15నుంచి అమలులోకి రానున్నాయి. ఆర్‌బిఐ ప్రకటననేపథ్యంలో ఇప్పటికే పలు ప్రభుత్వ ప్రైవేటు రంగ బ్యాంకులు వడ్డీరేట్ల ప్రయోజనాన్ని వినియోగదారులకు బదిలీ చేస్తున్నట్లు వెల్లడించాయి. రిజర్వుబ్యాంకు తాజాగా 50 బేసిస్‌పాయింట్లు తగ్గించింది. దీనితో రెపోరేటు 5.50శాతానికి దిగివచ్చింది. ఈక్రమంలోనే రుణరేట్లను ఎస్బీఐ సవరించింది. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ 8.65శాతం నుంచి 8.15శాతానికి తగ్గించింది.హోమ్‌లోన్, ఎంఎస్‌ఎంఇ, రిజర్వుబ్యాంకు సూచించిన కొన్ని రుణాలకు ఇబిఎల్‌ఆర్ వర్తిస్తుంది. రుణగ్రహీత సిబిల్ స్కోరు ఆధారంగా హోమ్‌లోన్ 7.50నుంచి 8.45శాతంమధ్య లభిస్తాయి. ఇప్పటికే రుణాలు తీసుకున్నవారితోపాటు కొత్తరుణాలుతీసుకునేవారికి కూడా ఈ తగ్గింపుప్రయోజనం ఉంటుంది. గృహారుణాలకు రెపోరేటును అనుసంధానంచేసేందుకు ఇబిఎల్‌ఆర్ విధానం 2019 అక్టోబరు ఒకటవతేదీనుంచి ఎస్‌బిఐ కొనసాగిస్తోంది.

## మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసిన సుంకర శ్రీనివాస్



కడప జూన్, 15 జర్నలిస్ట్ ఫైల్: కడప జిల్లా చింతకొమ్మదిన్నె, బుగ్గలేటిపల్లిలో కొత్తగా ప్రారంభమైన ఎడిఫై స్కూల్ ప్రాంభోత్సవ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీ.సీ.జనార్ధన్ రెడ్డి ని జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్ మరియు కడప అసెంబ్లీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రికి శాలువాతో సన్మానించి,పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు, తెలియజేశారు.అనంతరం జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై శ్రీనివాస్ మంత్రి తో ప్రత్యేకంగా చర్చించారు.

## తల్లికి వందనంతో దేశ చరిత్రలో సీఎం చంద్రబాబు రికార్డ్ సృష్టించాడు

- తెలుగుదేశం పార్టీ నాయకులు- మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి - కంట ఆనంద్ బాబు



కడప జూన్, 15 జర్నలిస్ట్ ఫైల్: ఒకేరోజు 67 లక్షల మంది విద్యార్థులకు 42 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం పదివేల కోట్ల రూపాయలు పైగా తల్లుల ఖాతాలో జమ చేయడం దేశ చరిత్రలో ఒక రికార్డ్ సృష్టించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి దక్కిందని తెలుగుదేశం పార్టీ నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కంట ఆనందబాబు అన్నారు.శనివారం విలేకరులతో మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కంట ఆనంద్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గర్వపడే విధంగా సుపరిపాలనకు తొలి అడుగులోనే సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది.గత వైసిపి ప్రభుత్వం ఎంతమంది పిల్లలు ఉన్నా అమ్మవడి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఒక్కరికే అని మోసం చేశారు అని తెలిపారు.చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ నలుగురు పిల్లల ఉన్న తల్లులకు కూడా తల్లికి వందనం అమలు చేస్తూ ఎకౌంట్లో 60 వేల రూపాయలు జమ చేశారు. కడుపు వైసిపి నేతలు 2000 లోకేష్ జేబులోకి పోయాయా అనడం సిగ్గుచేటని గతంలో వైసీపీ ప్రభుత్వంలో కూడా 15000 చెప్పి 2000 తగ్గించి స్కూల్ మైంటైన్స్ ఖర్చులు తీసి ఇచ్చారని గుర్తు చేశారు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏడాదికి 34 వేల కోట్లు ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ లబ్ధిదారులకు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభం రోజే తల్లికి వందనం నిధులు జమతోపాటు.పుస్తకాలు, నాణ్యమైన కిట్లు అందించిన ఘనత మంత్రి నారా లోకేష్ బాబు కి అన్నారు.

## ప్రతి ఒక్కరికి హెల్మెట్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి



పులివెందుల జూన్ 15 జర్నలిస్ట్ ఫైల్: పులివెందుల నియోజకవర్గం స్థానిక తొండూరు మండలంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వద్ద ఎస్సై ఘన మద్దిలేటి మండలంలోని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తలకు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అలాగే మద్యం సేవించి వాహనం నడిపినచో వారికి కొత్తగా వచ్చిన చట్టం ప్రకారము 1500 రూపాయలు జరిమాన విధించి వారికి డ్రైవింగ్ లైసెన్స్ ను రద్దు చేయడం జరుగుతుందని కావున ప్రజలు ఇది గమనించి మద్యం సేవించి వాహనం నడపరాదని రోడ్డుకు ఇరువైపులా టూ వీలర్ త్రీ వీలర్ వాహనాలను అడ్డంగా పెట్టరాదని అలా పెట్టిన వారిపై చర్యలు తప్పవని ప్రజలను ఉద్దేశించి వారికి హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ పరిధిలో కానిస్టేబుళ్లు ఏపీఎస్పీ పోలీసులు పాల్గొన్నారు.

## భాషా పండితులకు పదోన్నతులు కల్పించి న్యాయం చేయండి



కడప ప్రతినిధి జూన్ 15 జర్నలిస్ట్ ఫైల్: భాషా పండితులకు పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని భాషా పండితుల సమైక్య నాయకులు స్వతంత్ర బాబు, విజయ భాస్కర్ వెంకటరమణలు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు భాషా పండితులకు పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ బదిలీలు ఎప్పుడు జరిగినా తమకు తెలియకుండానే తాము పనిచేస్తున్న ఉద్యోగ స్థానాలను కోల్పోయి మరో చోటుకు వెళ్లాల్సిన టువంటి దుస్థితి ఏ ఉద్యోగికి ఈ రాష్ట్రంలో లేదు ఒక భాషా పండితులకు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.2019 లో జరిగిన భాషా పండితుల ఉన్నతీకరణలో డీఈవో పూల్ లో మా పోస్టులను మరొకరికి ఇవ్వడం ద్వారా ఈ అన్యాయానికి ప్రతి సంవత్సరము సాధారణ బదిలీలలో మేము పనిచేస్తున్న స్థానాలను కోల్పోవాల్సినటువంటి దుస్థితి మాకు ఏర్పడి ందన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని వేడుకుం టున్నాము. అలాగే ఎన్నికల హామీ ముందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాకు తప్పకుండా ప్రభుత్వం ఏర్పడగానే న్యాయం చేస్తా అన్నారు కాబట్టి ఇప్పుడు మా సమస్యను పరిష్కరించి ఉన్నతీకరించిన మా పోస్టును తిరిగి మాకు ఇవ్వాలని ఈ సందర్భంగా మేము ప్రభుత్వ అధికారులను ప్రభుత్వాన్ని వేడుకుంటు న్నామని ఆవేదన వెలుబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## ఎడిపై విద్యాసంస్థ విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా ఉండాలి






ఏడి పై విద్యాసంస్థను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త నర్సింహారెడ్డి

కడప జూన్, 15 జర్నలిస్ట్ ఫైల్: చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలేటి పల్లె సమీపంలో ఎడిఫై స్కూల్ విద్యాసంస్థను రాష్ట్ర మంత్రి బీ.సీ.జనార్దన్ రెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారె డ్డిలు ప్రారంభించడం జరిగింది.రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఎడిపై విద్యాసంస్థ విద్యార్థుల భవిషత్యును ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చి దిద్దాలని ఆకాంక్షించారు. ఒకప్పుడు ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటే హైదరాబాదు,ఢిల్లీ, బెంగళూరు అలా వెళ్లే వాళ్ళం కానీ ఇప్పుడు మన కడపలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని మంత్రి తెలిపారు. ఒక నియోజకవర్గ పరిధిలో స్కూల్ అంటే చాలా చిన్నదిగా ఉంటుంది అని అనుకున్నాను కానీ ఇక్కడికి వచ్చి చూస్తే చాలా పెద్ద స్కూలు, అలాగే విద్యా వ్యవస్థ అంటే ఒక బిజినెస్ పరంగా కాకుండా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. అలాగే పుత్తానరసింహారెడ్డి మాట్లాడుతూ ఫీజులు కూడా మరి అంత ఎక్కువగా కాకుండా సరైనటువంటి రీతిలో తీసుకుంటే,ఎక్కువ మంది పిల్లలు వచ్చే అవకాశం ఉంటుం దనిదమేనేజిమెంటుకు సూచించారు. అదేవిధంగా స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్లు నాగరాజు, సునీల్ మాట్లాడుతూ ఇందులో టీచింగ్ సిబ్బందిని అత్యంత్య నిష్టానుతులైన వారిని వివిధ రాష్ట్రాల నుంచి తీసుకోవడం జరిగిందన్నారు. విద్యతో పాటు వినోదాన్ని కల్పించే స్విమ్మింగ్ పూల్, స్పోర్ట్స్, ఎడ్యుకేషన్ అన్ని కలిపి ఉంటాయన్నారు.

ఈ కార్యక్రమంలో ఎడిఫై డైరెక్టర్ ఏకే అగర్వాల్, చైర్మన్ టీ.వీ.సుబ్బారెడ్డి,అలాగే ఎడిఫై స్కూల్ సిబ్బంది,పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## మాస్టర్ ట్రైనర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో యోగ మాక్ డ్రిల్



వేముల జూన్ 15 జర్నలిస్ట్ ఫైల్: వేముల మండలం స్థానిక వేముల లో గ్రామ సమాఖ్యలు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాన్ని మాస్టర్ ట్రైనప్పుడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణవేణి మాట్లాడుతూ యోగా చేయడం దినచర్యగా మార్చుకోవాలని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమ వుతుందని అన్నారు. మండల టిడిపి నాయకులు పేర్ల శేషారెడ్డి మాట్లాడుతూ మానసిక శారీరక ఆరోగ్యం దైనందిన జీవితంలో ఉత్సాహంగా ఉండడానికి యోగ దోహదపడుతుంది అని అన్నారు. మాస్టర్ ట్రైనరు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ అయిన ఆంజనేయులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా యోగ శిక్షణ కార్యక్రమం అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నారని ప్రజలు, యువత, డ్వాక్రా మహిళలు చురుకుగా పాల్గొని జూన్ 21 అంతర్జాతీయ యోగా డే యోగా కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. నిజజీవితంలో శారీరక మరియు మానసిక దృఢత్వం యోగాతో సాధ్యమని తెలిపారు. డ్వాక్రా మహిళలు కుటుంబ సమేతంగా యోగ మాక్ డ్రిల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. యోగ మాక్ డ్రిల్ లో భాగంగా శారీరక వ్యాయామం, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం మొదలైన అంశాల పైన శిక్షకులు అభ్యాసనం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, కమ్యూనిటీ కోఆర్డినేటర్, గ్రామ సమాఖ్య అసిస్టెంట్, డ్వాక్రా లీడర్లు, యువత, రైతులు విరివిగా పాల్గొన్నారు.

## రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం



ప్రొద్దుటూరు, జూన్ 15 జర్నలిస్ట్ ఫైల్: శనివారం సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డు లోని అన్వర్ థియేటర్ వద్ద టిడిపి బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్య ంలో దాదాపు 1000 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రజలు మాట్లాడుతూ ప్రతి శనివారం పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లోని పాత బస్టాండ్ వద్ద లేదా, మైదుకూరు రోడ్డు లోని అన్వర్ థియేటర్ వద్ద, పౌర్ణమి సందర్భంగా టూ టౌన్ పోలీసు స్టేషన్ సమీపంలోని పెద్దమ్మ ఆలయం వద్ద గత 4 సంవత్సరాల నుండి అన్నదానం నిర్వహిస్తూ ప్రతి రోజు ఏదో ఒక పని నిమిత్తం ప్రొద్దుటూరు కు విచ్చేసే పేద ప్రజలకు శనివారం రోజు ఆకలి బాధ లేకుండా రుచికరమైన ఆహారం అందించడం ప్రశంసనీయమని వివరించారు. చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ తాను తన శక్తికొలది ఈ అన్నదానాన్ని తన తండ్రి కోరిక మేరకు కొనసాగిస్తూ వస్తున్నానని, తన కుటుంబ సభ్యుల, మిత్రుల సహకారం ఎనలేనిదన్నారు. భవిష్యత్తులో కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, రిటైర్డ్ ఏఈ రామ సుబ్బన్న యాదవ్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, చింతల రాఘవేంద్ర యాదవ్, మూరబోయిన శ్రీనివాసులు యాదవ్, బంగి శివప్రసాద్, సీమాంధ్ర సంక్షేమ సంఘం పట్టణ ట్రెజరర్ రామచంద్ర రాజు, టైలర్ ప్రసాద్, రామయ్య గౌడ్, ఏసునాథ్ రెడ్డి, కర్ణ యాదవ్, గోపవరం సుబ్బారాయుడు, డ్రైవర్ బాషా, హరీష్, నల్లం రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## కడపలో రక్తదాన శిబిరం

100 మంది రక్తదాతలకు అభినందనలు తెలిపిన మాజీ డిప్యూటీ సీఎం ఎస్. బి.అంజాద్ భాషా



కడప జూన్, 15 జర్నలిస్ట్ ఫైల్: కడప నగరంలోని ఎస్ఏక్యూ టెక్నాలజీస్ ఇన్స్టిట్యూట్ లో ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈకార్యక్రమం రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహించబడగా, దాదాపు 100 మంది రక్తదాతలు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం శ్రీ ఎస్.బి.అంజాద్ భాషా గారు పాల్గొని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. రక్తదానం ఒక మహత్తరమైన మానవతా సేవ అని, రక్తం అవసరమైన ప్రతి వ్యక్తికి సహాయం చేయాల్సిన బాధ్యత మనందరిదీ అని ఆయన పేర్కొన్నారు.ఈ శిబిరంలో రక్తదానం చేసిన వారందరికీ ప్రత్యేకంగా సర్టిఫికెట్లు కూడా ప్రధానం చేయడం జరిగింది.ఈ రాణా ప్రతాప్,జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, పెద్దిరెడ్డి రఘునాథ్ రెడ్డి, మహేష్ ఉన్నారు.

## పెండింగ్‌లో ఉన్న 3 నెలల వేతనాలు ఇవ్వాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్



జమ్మలమడుగు జూన్, 15 జర్నలిస్ట్ ఫైల్: జిల్లా వ్యాప్తంగా, మరియు జమ్మలమడుగు ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు ఇవ్వాలని ఎన్జీవో హెూమ్ లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ జిల్లా అధికారులను కోరారు.ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నదని ఆరోపించారు. జమ్మలమడుగు ప్రభుత్వ హాస్పిటల్లో శానిటేషన్ కార్మికులకు మూడు నెలలు దాటి నాలుగు నెలలు అవుతున్న వేతనాలు రాకపోవడం అన్యాయం అని తెలిపారు. అప్పులు తెచ్చుకున్న సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు .జీవో నెంబర్ 549 ప్రకారం 16,000 వేతన ఇవ్వాల్సి ఉండగా, కేవలం 11800 /మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. అడిగితే బెదిరించడం దుర్మార్గం అని తెలిపారు. అంతేకాకుండా 16000/ ఇవ్వాల్సినటువంటి డబ్బులు 11800/ ఇవ్వడంలో అంతర్యం ఏమిటని తెలిపారు. ఈ డబ్బులు కాంట్రాక్టర్ కాజేసి కొల్లగొట్టడం సరైనది కాదని తెలిపారు .ఈఎస్ఐ పీఎఫ్ అప్డేట్ కట్టడం లేదని ఆరోపించారు= ముఖ్యంగా వీక్లీ ఆఫ్ లు ఇవ్వకపోవడం, క్యాజువల్ సెలవులు ఇవ్వ కపోవడం సరైనది కాదని తెలిపారు. 100 పడకల ఆసుపత్రికి కేవలం 14 మంది మాత్రమే పనిచేయడం వల్ల కార్మికులకు అదనపు భారంపడుతుందన్నారు.కనుక అధికారులు ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. అంతేకాకుండా పెండింగ్లో ఉన్న డిమాండ్ చేస్తారు.కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటూ, వేతనంలో కోత కోస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శరత్ అనే కాంట్రాక్టర్ కార్మికుల బాధలు పట్టించుకోకుండా, కార్మికుల సొమ్మును దోచుకుంటున్న శరత్ ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు.ఈ సమావేశంలో సిఐటియు గౌరవ అధ్యక్షుడు పట్టణ అధ్యక్షుడు ఏసుదాసు హాస్పిటల్ శానిటేషన్ గౌరవాధ్యక్షుడు వినయ్ కుమార్ పాల్గొన్నారు

## వెంకటేశ్వర విద్యాసంస్థల ఆధ్వర్యంలో ముందస్తు యోగాంధ్ర కార్యక్రమం



మైదుకూరు జూన్, 15 జర్నలిస్ట్ ఫైల్: వెంకటేశ్వర విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినిలు కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారం సూక్ష్మ, స్థితిలీకరణ వ్యాయామాలు, ప్రాణాయామ వంటి వాటిని నిర్వహించారు. యోగ గురువులు పలు ఆసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ, యోగా శరీర ఆరోగ్యానికి తోడు మానసిక శాంతికి మార్గదర్శకమని చెప్పారు. ప్రత్యేకించి నిత్యం 30 నిమిషాలు యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు.ఈకార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల చైర్మన్ దుగ్గిరెడ్డి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పిలుపుమేరకు ముందస్తు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నేటితరం యువత ఒత్తిడికి గురవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో భాగం చేసుకుని ప్రతిరోజు అభ్యసించాలన్నారు.యోగా ఒక ప్రాచీన భారతీయ సంపదని దానిని తిరిగి మన జీవితం లోకి తీసుకురావడానికి, దేశ ప్రధాని ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యోగాంధ్ర అనే వినూత్న కార్యక్రమాన్ని రూపొందించి నెల రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా యోగ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు యోగా పై అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నారన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించనున్న కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటారన్నారు. మానసిక ఒత్తిడిని జయించాలన్న, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్న యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుండే యోగాను అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## థాంక్యూ 'సీఎం' సార్..!


లబ్ధిదారులైన ముస్లిం మైనారిటీ మహిళలు



రాయచోటి జూన్, 15 జర్నలిస్ట్ ఫైల్: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన తల్లికి వందనం శుక్రవారం తాజాగా అమలు చేసిన విషయం అందరికి తెలిసిందే. తల్లికి వందనాన్ని ఏడాది లేటుగా అమలు చేస్తుందన్న విమర్శల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తిప్పికొట్టారు. దీంతో విమర్శించిన వారికి దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అయింది. కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంత మందికీ ఈ పథకం డబ్బులు ఇస్తామన్న హామీ మాత్రం పక్కాగా అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అన్నమయ్య జిల్లా పరిధిలోని మండల కేంద్రమైన కలకడ లో ఉన్న ఒక ముస్లిం మైనారిటీ ఉమ్మడి కుటుంబంలో లోని ముగ్గురు తల్లులకు వారి 12 మంది పిల్లలకు రూ.1.56 లక్షలు తమ అకౌంట్లో డబ్బులు జమ పడడంతో ఆ కుటుంబ సభ్యులందరూ సంతోషం వ్యక్తం చేస్తూ 'థాంక్యూ 'సీఎం' సార్..!' విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లకు లబ్ధిదారులైన ముస్లిం మైనారిటీ మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మామిడి పంట రైతులకి గిట్టుబాటు ధర ఎక్కడ ఎందుకు ఇంకా మామిడి సాగు దండగ

రైల్వే కోడూరు జూన్ 15 జర్నలిస్ట్ ఫైల్: రైల్వే కోడూరు రాజంపేట మామిడి పంట చాలా ఎక్కువగా సాగు చేస్తుంటారు గత రెండు సంవత్సరాల నుండి మామిడి తోట రైతులకి నీరు ఉపయోగంగా మారింది రైల్వే కోడూరు రాజంపేట నియోజకవర్గంలలో మామిడి, బొప్పాయి, అరటి, మొదలగు పండ్ల తోటలు భారీ ఎత్తున సాగు చేస్తారు. కానీ గత రెండు సంవత్సరాల నుండి మామిడి తోటలు రైతులకు కంటతడి పెట్టిస్తున్నాయి మామిడి రకాల లో పులిహోర 8 రూపాయల నుండి 15 రూపాయల వరకు, బెనిష పది రూపాయల నుండి 30 రూపాయల వరకు, నీలం పది రూపాయలు వరకు,బెంగళూరు మూడు రూపాయల నుండి నాలుగు రూపాయలు వరకు, రుమాని, పలు రకాల మామిడి రకాలు ఎన్నడూ లేని విధముగా ఈ సంవత్సరం మార్కెట్ ధరలు ఉండడం చాలా ఘోరముగాను ఉన్నవి, రేట్లు లేకపోవడంతో ఎంతో కొంత వస్తుందని రైతు పొలంలో నుండి కోసుకొచ్చిన వంటి కాయలకు ధరలు లేకపోవడం వలన కూలీలకి ట్రాక్టర్ బాడుగులకి కూడా రావడంలేదని మార్కెట్ మండీలు వెలుపల మామిడికాయలను ఎక్కడంటే అక్కడ అలా వదిలేసి రైతులు లబోదిబోమంటున్నారు ఇదే విధముగా మరొక సంవత్సరం కానీ మామిడికాయలకు ధరలు లేకపోతే మామిడి చెట్లను పూర్తిగా నరికి వేసే విధముగా రైతులు ఉన్నారు, ప్రతి ఏడాది ఒక్కొక్క ఎకరం మామిడి తోటకి దాదాపుగా



30 వేలు నుండి 50 వేలు వరకు పెట్టుబడి పెట్టి వచ్చే పంటకి ధర ఉంటాదని అనుకుంటే రైతులు భారీ ఎత్తున నష్టపోతున్నాము అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## యువత రక్త దాతలు కావాలి



కడప ప్రతినిధి జూన్ 15 జర్నలిస్ట్ ఫైల్: యువత రక్తదాతలుగా మారాలని జేమ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత మజార్ అలీఖాన్ అన్నారు.శనివారం జేమ్స్ పాఠశాల నందు జూన్ 14 రక్తదాతల దినోత్సవం సందర్భంగా కడప నగర చిలకల బావి వద్ద ఉన్న జెమ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు యువత రక్తదాతలు కావాలని అన్నారు.కడప జిల్లాను రక్తదాతల జిల్లాగా గా చేద్దాం, కరపత్రాలను జెమ్స్ స్కూల్ అధినేత మాజర్ అలీ ఖాన్ చేతుల మీదుగా యువతకు ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది, జరిగింది, రక్తదానంపై దాదాపు మూడు సంవత్సరాల నుండి రక్తదాన కరపత్రాలను పంచుతూ సేవలందిస్తున్న అబ్దుల్ రాయల్ కరిముల్లా న ఆయన అభినందించారు, ఆపద సమయాల్లో రక్తం ఇచ్చి ఎందరినో కాపాడడం మన అదృష్టంగా భావించాలని అన్నారు.రక్తం ఎన్నిసార్లు మనం దానం చేసిన మరింత ఆరోగ్యాన్ని పొందిన వారమవుతామని సూచించారు. యువత రక్తం ఇచ్చే అంశంపై అవగాహన పెంచుకొని రక్తదాతలుగా మారాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జేమ్స్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు,

# కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమం పై నమ్మకంతో వై, సి, పి,పార్టీ 40 మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నారు

### మంత్రి కొలుసు పార్థసారధి





**నూజివీడు:జూన్: 15 జర్నలిస్ట్ ఫైల్:** కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై నూజివీడు మండల వై, సి, పి,పార్టీ, ఎమ్, పి, పి, ఎ, శిరీష,మరియు 40 మంది వై, సి, పి, కార్యకర్తలు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయిన వై, సి, పి, కార్యకర్తలు.ఎమ్, పి, పి, శిరీష మరియు 40 మంది వై, సి, పి. కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి జాయిన్ చేసుకున్న రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి. మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన అరాసకాలు తట్టుకోలేక కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ,పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యత్వం తీసుకొన్నారన్నారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా నెరవేస్తున్న కూటమి ప్రభుత్వం అన్నారు, పింఛన్లు 4 వేలు పెంపు, ఉచిత గ్యాస్ 3సిలిండర్లు, తల్లికి వందనం, అందజేసామన్నారు.

త్వరలో రైతు భరోసా ఆందజే స్తామన్నారు, అంతేగాక త్వరలో ఉచిత బస్ సర్వీసు, నిరుద్యోగ భృతి, పద్మ సాలీలకు విద్యుత్ రాయితీ, మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ,20వేలు అందించామన్నారు, అమరావతి అభువృద్ధి చేయాలన్న, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలన్నా, తెలుగుదేశం పార్టీ కే సాధ్యం అన్నారు, దూరదృష్టి, కృషి, పరిపాలన దక్షకుడు అయిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం పై నమ్మకంతో ప్రపంచ బహుళ జాతి సంస్థలు మన రాష్ట్రంలో ఇప్పటికే రూ,20 లక్షల పెట్టుబడులు పెట్టాయని తద్వారా సుమారు 4.50 .లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని మంత్రి అన్నారు.

రానున్న 5 సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగ కల్పన కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు, తెలివైన యువ నాయకుడు నారా లోకేష్ బాబు విద్యా విధానంలో అనేక సంస్కరణలు తెచ్చారని తద్వారా నాణ్యమైన విద్యనందిస్తున్నామన్నారు, డిప్యూటీ సి, ఎమ్, నాయకత్వంలో గ్రామాలు బలోపేతం అయి గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయ న్నారు, త్వరలో సుమారు,17 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు నియమి స్తున్నామన్నారు.ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వచ్చే ప్రతి వారికి ఆహ్వానం తెలియజేస్తూ ప్రత్యేక గౌరవం తెలుగుదేశం పార్టీ ఇస్తుందని మంత్రి అన్నారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూడాలి, టీమ్ వర్క్ చేయాలి

### - ఈవో శీనానాయక్





**విజయవాడ, జూన్ 15 జర్నలిస్ట్ ఫైల్:** ఇంద్రకీలాద్రి క్షేత్రంలో పనిచేసే ప్రతీ ఉద్యోగి క్షేత్రస్థాయిలో పరిస్థితి గమనించి, టీమ్ వర్క్ చేసి భక్తుల సంతృప్తి స్థాయి పెంచాలని ఆలయ కార్యనిర్వహణాధికారి వి. కె. శీనానాయక్ అన్నారు.శనివారం సాయంత్రం బదిలీపై వచ్చిన, కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఆలయ సిబ్బందితో సమావేశం జరిపారు.ప్రభుత్వ ఆదేశాలు అనుసరించి అందరం కలిసికట్టుగా పనిచేద్దామని, పని చేయని వారిని ఉపేక్షించలేనని, ప్రతి వారం ప్రధాన దేవాలయాల ర్యాంకింగ్ ను ప్రభుత్వం పరిశీలిస్తుందని,సిబ్బంది పనితీరు పైనే దేవాలయం ర్యాంకింగ్ ఆధారపడియుందని అన్నారు.ఎ.ఇ.ఓ.లు, సూపరింటిండెంట్లు, గుమాస్తాలు ఫీల్డ్ లెవల్ ఇన్స్పెక్షన్స్ చేయవలెను.పనికిరాని వస్తువులు, ఉపయోగించని వస్తువులు ఎక్కడపడితే అక్కడ ఉండి దేవస్థాన ఆధ్యాత్మికతను దెబ్బతీస్తున్నాయి.వాటిని తీసివేసి శుభ్రంగా ఉంచాలి. శానిటేషన్, సెక్యూరిటీ,తదితర వ్యవస్థలు మీద సిబ్బందికి పరిశీలన ఉండాలి. టోల్గేట్, పార్కింగ్, షాపులు వారిమీద దేవస్థానం నియంత్రణ లేకుండా ఉంటే వారు ఇష్టానుసారం వ్యవహరిస్తే చెడ్డపేరు దేవస్థానం పొందుతుంది.ఇది బాధ కలిగిస్తుంది. భక్తులను ఇబ్బందిపెట్టకుండాచూడాలి. భక్తుల నుండి మంచి ఫీడ్ బాక్ రావాలి, భక్తుల నుండి ఫీడ్ బాక్ తీసుకుని ప్రభుత్వానికి పంపడం అందరి బాధ్యత ఓవర్ ఆల్ ఫీడ్ బ్యాక్ లో దుర్గమ్మగుడి మంచి స్థానంలో ఉండాలి దేవస్థానం పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ మీద ఉన్నత స్థాయిలో పిర్యాదులు ఉన్నాయి. కచ్చితంగా మార్పురావాలి.వృద్ధులు, వికలాంగుల వాహనాలు సరిగ్గా నడపాలి, భక్తులతో గౌరవంగా వ్యవహరించకపోతే ఇబ్బంది తప్పదు. ఇ.ఓ.ఆదేశాలు, ప్రభుత్వ సమీక్ష ఆదేశాలు సిబ్బంది ఖచ్చితంగా పాటించాలి.

సెక్షన్స్ వారీగా సిబ్బంది తీసుకోవలసిన చర్యలు:1) సి హెచ్ రంగారావు, అసిస్టెంట్ కమిషనర్.
లీజస్, ల్యాండ్స్, లీగల్ సెక్షన్స్ : దేవస్థానం ల్యాండ్స్ కౌలు, లీజులు స్టేటస్ సమర్పించవలెను. ఇటీవల కొన్ని స్థలాలు ఆక్రమణ అయ్యాయి అని వచ్చిన వార్తలు, వాటిపై పంపిన నివేధికలు పరిశీలించి స్టేటస్ సమర్పించవలెను. కనకదుర్గా నగర్ నుండి షాపులు తరలింపు తదితర విషయాలు ఫాలోప్ చేయవలెను. సర్వీస్, నాన్ సర్వీస్ విషయాలు పై కోర్టుకేసులు పరిశీలించి పరిష్కారానికి మార్గం చూడవలెను.దుర్గా ఘాట్లో అసలు ఎంతమందికి హాకర్ లైసెన్స్ ఇచ్చాము, అక్కడ ఎంతమంది వ్యాపారం జరుపుతున్నారు, ఎంత ప్రదేశం కేటాయించాము, అద్దె బకాయిలు ఎంత ఉన్నాయి అనే విషయాలపై నివేదిక ఇవ్వగలరు.

2) బి.వి.రెడ్డి, ఎ.ఇ.ఓ. అన్నదానం, అకామిడేషన్, వేదపాఠశాల సెక్షన్స్ :-పాయింట్స్ : ముఖ్యమంత్రిగారి ఆదేశాల ప్రకారం భక్తుల ఫీడ్ బాక్ నిమిత్తం అన్నదానంవద్ద రోజుకు 1500కి పైగా భక్తుల ఫోన్ నెంబర్లు అప్లైన్ చేయవలెను.దీని నిమిత్తం అన్నదానం మొత్తం సిబ్బందిని బాధ్యులను చేయవలెను.దేవస్థానం సత్రములు, అతిథి గృహములు పూర్తి స్థాయిలో భక్తులకు అందుబాటులోనికి రావడానికి తగు చర్యలు తీసుకోవలెను. సీతానగరం సీత బిల్డింగ్ స్వాధీనంకొరకు దేవదాయశాఖ కార్యాలయంలో ఫాలోప్ చేయవలెను.జమ్మిదొడ్డి నుంచి ఆడిట్ ఆఫీస్ మహామండపంకు మార్పు చేసి అన్ని గదులు భక్తులకు కేటాయించటానికి ఇంజనీరింగ్ వారితో సమన్వయం చేసుకోవాలి. వేదపాఠశాల సౌకర్యాలు మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవలెను.

3) ఎన్.రమేష్ బాబు ఎ.ఇ.ఓ., మెయిన్ టెంపుల్, ప్రోటోకాల్, ప్రొవిజన్స్, ఫెస్టివల్స్, పూజలు, స్టేషనరీ సెక్షన్స్ : భక్తుల దర్శనాల విషయంలో జాగ్రత్తలు పాటించాలి.ప్రొటోకాల్ ఎవరికి వర్తిస్తుంది, ఎవరు రికమండ్ చేస్తున్నారు గమనించి వ్యవహరించవలెను. వి.ఐ.పి.లు, సినీతారలతో ఫోటోలకోసం సిబ్బంది ఎగబడి ఆలయ సాంప్రదాయాలను విస్మరిస్తున్నారు.ప్రముఖులకు ఆలయ ఈ.ఓ., ఎ.ఇ.ఓ వార్లు చిత్రపటం, ప్రసాదం ఇస్తున్నప్పుడు విధులతో సంబంధంలేని వ్యక్తులు ఫోటోలలో ఉంటున్నారు. తిరుమలలో ఏ విధమ్మైన కట్టుబాటు ఉందో అదే విధంగా ఫాలో అవ్వాలి.నిబంధనలను అతిక్రమణ చేసేవారిని హెచ్చరించాలి.ప్రసాదాల తయారీ సరుకుల నాణ్యత ఎప్పటికప్పుడు పరిశీలించాలి, ల్యాబ్ టెస్ట్ తరువాతనే బిల్లులను చెల్లించాలి.ఆర్జిత సేవలు, పూజలు, ఫెస్టివల్స్ నిర్వహణ పట్ల భక్తులలో సంతృప్తి స్థాయి పెంచాలి.సంకష్టహర చతుర్ధశి, సరస్వతీ హోమం, సుబ్రహ్మణ్య కళ్యాణం, పౌర్ణమి నగరోత్సవం గురించి 3రోజులకు ముందే దేవస్థానం పి.ఆర్.ఓ.కు ఎ.ఇ.ఓ., స్థాయిలోనే నోట్ ఇవ్వవలెను.ఆర్జిత సేవలు సమయానికి ప్రారంభం అవ్వటం, భక్తులతో నిధానంగా వ్యవహరించటం కీలకం. దేవస్థానం ఫెస్టివల్ క్యాలెండర్ 2రోజులలో రూపొందించి వైదిక కమిటీ ఆమోదంతో దేవస్థానం వెబ్ సైట్ లో అప్లోడ్ చేయవలెను. సోషల్ మీడియా ద్వారా ఫెస్టివల్స్ ప్రచారం చేయవలెను.2026 వార్షిక క్యాలెండర్లు దసరాకి ముందే ముఖ్యమంత్రిగారితో ఆవిష్కరణచేసి దసరాకు, భవానీ దీక్షలకు భక్తులకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవలెను.డాక్టర్ కె.గంగాధర్, ఎ.ఇ.ఓ.ఇన్చార్జ్, ( పి.చంద్ర శేఖర్ ,ఎ.ఇ.ఓ. వారి సెలవులో) అడ్మినిస్ట్రేషన్, కౌంటర్స్ సూపర్విజేషన్, సెక్యూరిటీ , శానిటేషన్ సెక్షన్స్ : సర్వీస్ మ్యాటర్స్లో ఫైల్స్ పెండింగ్ లేకుండా చూడవలెను. స్పెషల్ గ్రీవెన్స్ లో వచ్చిన ధరఖాస్తులు పరిష్కారం చేయవలెను. అన్ని టిక్కెట్ కౌంటర్లు, సేల్ కౌంటర్స్ ప్రతిరోజూ తనిఖీ చేయవలెను.సెక్యూరిటీ, శానిటేషన్ పనితీరు మెరుగుపరచటానికి అన్ని చర్యలు తీసుకోవాలి.ఆడిట్ అభ్యంతరాలుమీద స్పెషల్ డ్రైవ్ నిర్వహించవలెను. అభ్యంతరాలు పరిష్కారానికి సెక్షన్ల వారీగా సమీక్ష నిర్వహించి, చర్యలు తీసుకోవలెను.శారీస్ విభాగం నుండి ఆషాఢ, శ్రావణ మాసంలో రద్దీకి తగ్గట్టుగా దేవస్థానమునకు చెందే చీరల విషయంలో జాగ్రత్తలు తీసుకోవలెను.పరిపాలనా విభాగం తరవాత కీలకమ్మైనది జనరల్ సెక్షన్ కాబట్టి...జనరల్ సెక్షన్ నుండి అన్నిరకాల సాధారణ, పరిపాలనా, భక్తుల సంబంధిత పిర్యాదులు తదితరముల మీద జనరల్ నోట్స్, ఆర్డర్స్ ఈ. ఓ. అనుమతితో జారీచేయవలెను.

ఎమ్.ఎస్.ఎల్.శ్రీనివాస్, ఎ.ఇ.ఓ. అకౌంట్స్, ప్రసాదం తయారి : అకౌంట్స్ సెక్షన్ నుండి ఆదాయ వ్యయములు, డిపాజిట్స్ తదితరములు పరిశీలించి తగు నివేదిక సమర్పించవలెను. బ్యాంక్ వడ్డీ రేట్లు ప్రసాదం తయారీలో అన్ని నాణ్యతా ప్రమాణాలు పాటించి, శ్యాంపిల్ కలెక్షన్ చేయవలెను. ఎన్.తిరుమలేశ్వరరావు ఎ.ఇ.ఓ.కేశఖండన, దత్తత దేవాలయాలు, దుర్గాఘాట్, కనకదుర్గానగర్ – కేశఖండనలో భక్తుల నుండి అధిక వసూలుమీద పిర్యాదులు ఎక్కువగా ఉన్నవి, కమీషనర్ వారు, సెక్రెటరీ వార్ల స్థాయిలో పిర్యాదులు పెరిగి ఉన్నవి, రాకుండా చూడాలి. దుర్గాఘాట్ పరిశుభ్రత, భక్తుల పుణ్య స్నానాలు, దుర్గాఘాట్లో హాకర్లు వారికి కేటాయించిన స్థలం దాటి ఆక్రమణ చేస్తున్నది అరికట్టవలెను. భక్తుల నుండి హాకర్లు అధిక రుసుములు వసూలు చేయకుండా నిరోధించవలెను.కనకదుర్గానగర్ నుండి మహా మండపం వరకు ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల సౌకర్యాలు పరిశీలించి ఎప్పటికప్పుడు సరైన చర్యలు తీసుకోవలెను.

డాక్టర్ కె.గంగాధర్, ఎ.ఇ.ఓ., శ్రీకనకదుర్గప్రభ మాసపత్రిక, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్, ధర్మప్రచారం(ధర్మపథం), భక్తుల ఫీడ్ బ్యాక్ నమోదు.: దేవస్థానంలో మనం చేసే మంచి భక్తులకు చేరాలంటే పి.ఆర్.ఓ.వ్యవస్థ ముఖ్యమ్మైనది. ఆ విధంగా ఇంకా మెరుగుగా పనిచేయాలి.ఈ దేవస్థానంలో ప్రవేట్ షాపులు నిండుగా ఉండి రోజుకు లక్షలాది రూపాయలు వ్యాపారం జరుగుతుండగా, ఇంత పెద్ద దేవస్థానంలో పబ్లికేషన్ స్టాల్ ఒక్కచోటే ఉండటం గమనించటమ్మైనది.భక్తులకు అందుబాటులో పబ్లికేషన్ స్టాల్ ఏర్పాటుకు స్టేషనరీ విభాగంవారితో కలిసి చర్యలు తీసుకోవలెను.రోజూవారీగా కౌంటర్ సేల్ నివేదిక ఇవ్వవలెను. ధరల పట్టిక లేదని, అధిక ధరలను వసూలు చేస్తున్నారని భక్తుల నుండి పిర్యాదులు వస్తున్నందున ధరల పట్టిక ఏర్పాటు, ప్రతీ వస్తువుకి రశీదు ఇచ్చే చర్యలు తీసుకోవలెను.ఈ సందర్భంగా దేవస్థానంలో సెల్ ఫోన్ భద్రం చేసే కౌంటర్, క్లోక్ రూమ్, శానిటేషన్, సెక్యూరిటీ బాధ్యులు తో ఇదే సమావేశం లో మాట్లాడారు.భక్తులు నుండి వస్తున్న పిర్యాదులు చూస్తే మీ పని తీరు తెలుస్తుందని అన్నారు. మొబైల్ ఫోన్స్ తో జనం ఆలయం లో తిరుగుతున్నారని, సెక్యూరిటీ ఈ విషయంలో ఫెయిల్యూర్ అవుతున్నారని, క్లోక్ రూమ్ లో అధిక వసూలు తగదని పేర్కొన్నారు.

# విజయవాడల ప్రెస్ క్లబ్ పై ఇరు పక్షాలు కలసి మాట్లాడుకోవాలి

### త్వరలో ఇరుపక్షాలను పిలుస్తా
### సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి



**విజయవాడ, జూన్ 15 జర్నలిస్ట్ ఫైల్:** విజయవాడ ప్రెస్ క్లబ్ ను అందరి ప్రెస్ క్లబ్ గా మార్చేందుకు న్యాయపోరాటం చేస్తున్న విజయవాడ ప్రెస్ క్లబ్ సాధనా సమితి ఆధ్వర్యంలో సమాచార శాఖ మంత్రి పార్థసారధిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ ప్రెస్ క్లబ్ విషయంపై ఇరుపక్షాల కూర్చోని మాట్లాడుకోవాలని అందుకు మేము ఇరుపక్ష లను పిలుస్తామని అన్నారు. జర్నలిస్టులం దరు కలసి ఉండాలని అన్నారు జర్నలిస్టు సంక్షేమ కోసం తమ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంద న్నారు.ప్రెస్ క్లబ్ అందరిది అయితే విజయవాడ జర్నలిస్టులకు మేలు జరుగుతుందని, సమర్థమంతమైన నాయకత్వంలో జర్నలిస్టులకు భద్రత, సంక్షేమం ఏర్పడుతుందని విజయవాడ ప్రెస్ క్లబ్ సాధనా సమితి సభ్యులు మంత్రికి వివరించారు.అందుకు స్పందించిన మంత్రి ఇరుపక్షాల ను పిలవాల్సిందిగా అడిషనల్ సెక్రెటరీ శ్రీమతి అనిత కు ఆదేశాలు జారి చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ప్రెస్ క్లబ్ సాధనా సమితి సభ్యులు వీర్ల శ్రీరామ్ యాదవ్,కూర్మ ప్రసాద్ బాబు,కే.నమ్మయ్య, ఎ.వి.వి.శ్రీనివాసరావు,మండవెల్లి మహేష్ కుమార్ పాల్గొన్నారు.

# జి. రామకృష్ణ కు డాక్టరేట్ ప్రదానం అభినందనీయం



**విజయవాడ, జూన్ 15 జర్నలిస్ట్ ఫైల్:** గత మూడున్నర దశాబ్దాలుగా పశుసంవర్ధక శాఖ ముత్యాలంపాడు గ్రామీణ వైద్యశాలలో లైవ్ స్టాక్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న పశ్చిమ కృష్ణా ఎన్జిజిఓ సంఘం ఉపాధ్యక్షులు జి. రామకృష్ణకు ఢిల్లీలోని ఎంబిఆర్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రముఖ సినీ నిర్మాత, దర్శకులు, నటులు, తెలుగు సాంస్కృత కళ అధ్యక్షులు డాక్టర్ కె. విజయ్ కుమార్, సుప్రీంకోర్టు న్యాయవాది డాక్టర్ రామ్ అవతార్ శర్మ, ఢిల్లీ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ కిరణ్ సేతి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వేదికపై ఎం బి ఆర్ యూనివర్సిటీ చైర్మన్ సి. పి. యాదవ్ చేతుల మీదుగా శనివారంఈ పురస్కారం పొందటం ఎంతో సంతోషం ఇచ్చిందని రామకృష్ణ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. పశుసంవర్ధక శాఖలోవివిధ హోదాల్లో పనిచేసి, మూగ జీవులకు సేవలు అందించారు. ఆయన బాధ్యత నిర్వహించిన గ్రామంలో శిథిల వ్యవస్థలో ఉన్న పశువైద్యశాలలను ఎటువంటి ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూడకుండా కేవలం రైతుల యొక్క సహాయ సహకారాలతో నూతన భవన నిర్మాణాలు చేపట్టి పూర్తి చేశారు. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల్లో మూగజీవాలకు అందించిన విలువైన సేవలు కూడా విశ్వవిద్యాలయం నిర్వాహకులు గుర్తించడంతో ఈ గౌరవ పురస్కారం తనకు లభించిందని రామకృష్ణ చెప్పారు. డాక్టరేట్ పొందిన సందర్భంగా ఏపీ ఎన్జిజిఓ రాష్ట్రఅధ్యక్షులు ఎ.విద్యాసాగర్ రాష్ట్ర జిల్లా నగర స్థాయి నాయకులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ చూపిన ఆణిముత్యాలకు బహుమతుల ప్రదానం




**ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నేను అండగా ఉంటానని భరోసా కల్పించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు- షైనింగ్ స్టార్స్-2025 పేరిట విద్యార్థులను ఘనంగా సత్కరించి, స్వచ్ఛందంగా స్వంత నిధులతో నగదు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు - మొత్తం 130 మందికి రూ.7.40 లక్షలు అందజేత**

**మైలవరం, జూన్ 15 జర్నలిస్ట్ ఫైల్:** 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించి మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఘనంగా సత్కరించి, మొత్తం 130 మందికి రూ.7.40 లక్షల ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. తమ చదువుల్లో అత్యదిక మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించి ప్రతిభ చూపిన సుమారు 120మంది విద్యార్థిని, విద్యార్థులను సన్మానించి నగదు బహుమతులను అందజేశారు. పదవ తరగతిలో పాఠశాల స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన 112 మందికి రూ.5వేలు చొప్పున రూ.5.60 లక్షలు, నియోజకవర్గ స్థాయిలో టెన్త్ లో మొదటి స్థానాల్లో నిలిచిన ముగ్గురికి రూ.10 వేలు చొప్పున రూ.30 వేలు, ఇంటర్మీడియట్లో నియోజకవర్గంలో ఐదు మండలాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన 15 మందికి రూ.10 వేలు చొప్పున రూ.1.50 లక్షలు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. తొలుత విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు స్వయంగా అల్పాహారాన్ని వడ్డించి, వారితో ముచ్చటిస్తూ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అల్పాహారాన్ని ఆరగించారు. మైలవరం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కల్యాణ మండపం వేదికగా శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులకు తన ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందన్నారు. ప్రతిభకు పేదరికం ఎప్పుడూ అడ్డు కాదన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు చదువు తోపాటు సంస్కారం కూడా ముఖ్యమన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినే అంటూ, ప్రభుత్వ పాఠశాలల నుండే ఐఏఎస్ లు, ఐపీఎస్ లు, ఎందరో గొప్పవాళ్ళు వచ్చారంటూ విద్యార్థిని, విద్యార్థులకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు స్ఫూర్తినిచ్చారు. ప్రతి విద్యార్థి టాప్ ర్యాంకులను, మార్కులను సాధించడంతో పాటు వారి నైపుణ్యాన్ని కూడా మెరుగు పరచుకుని దానికి అనుగుణంగా సృజనాత్మకతను వారు ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యార్థులు ఎప్పుడు సానుకూల దృక్పథం కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలన్నారు. సమాజంలో మంచి, చెడుల పట్ల విచక్షణ కలిగి ఉండాలన్నారు. మనదేశంలో సాధారణ స్థాయి నుంచి అత్యంత శిఖరాలకు ఎదిగిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఒక చిన్న కుగ్రామం నుంచి వచ్చి ఎదిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యారి ని, విద్యార్థులు చదువుకోటానికి తల్లిదండ్రులు కూడా ఇంటి వద్ద ఆహ్లాదకరమైన మంచి వాతావరణం కల్పించాలన్నారు. విద్యార్థులు కూడా అరచేతిలో అమరిపోతున్న సమాచార వ్యవస్థ సెల్ ఫోన్ టెక్నాలజీని కూడా విజ్ఞానాన్ని పెంపొందించు వినియోగించాలి తప్ప, ఇతరత్రా వ్యాపకాలపై దృష్టి పెట్టకూ డదన్నారు. దీనిపై తల్లిదండ్రులు కూడా వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఆర్థిక స్థితిగతులు బాగా లేదంటూ ఎమ్మెల్యే ముందు కంటతడి పెట్టిన పలువురు విద్యార్థిని, విద్యార్థులల సమస్యలపై ఎమ్మెల్యే తానున్నానంటూ భరోసా కల్పించారు. ప్రతిభ చూపితే తన ప్రోత్సాహకాలు ఎప్పుడూ ఉంటాయని తక్షణమే పలువురిని విద్యా అవసరాల నిమిత్తం దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. విద్యార్థులకు ఉచిత విద్య, స్కూల్ కిట్, బుక్స్, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనంతో పాటు వారి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం దూరదృష్టితో ప్రతి విద్యార్థికి తల్లికి వంద ఓనం పథకాన్ని అమలు చేసింద న్నారు. మైలవరం ని దాదాపు 38,800 మంది విద్యార్థిని, విద్యార్థులకు సుమారు రూ.50 కోట్ల రూపాయలను జమచేసి నట్లు వెల్లడించారు. తల్లికి వందనం నగదును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే షైనింగ్ స్టార్స్ - 2025 కార్యక్రమంలో నవ్వులు పూయించిన బుడతడు.**

ఎ.కొండూరుకు చెందిన కొప్పుల దుర్గా ప్రసాద్ రెడ్డిగూడెం మండలం కుదప ప్రభుత్వ హైస్కూలులో 10వ తరగతి చదివి ప్రతిభ చూపడంతో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు షైనింగ్ స్టార్స్ కార్యక్రమానికి ఆహ్వానించబడ్డాడు.

తన అభిప్రాయాలను చెబుతూ తాను ఉదయాన్నే ఇంటింటికి తిరిగి పేపర్ వేస్తానని, ప్రతి రోజు స్కూల్ కి లేటైతే టీచర్ కొప్పడే వారని, తాను స్కూల్ కి వెళ్ళే టైమ్ కి బస్ లేక రోజూ లిఫ్ట్ అడిగి స్కూల్ కి వెళ్ళేవాడినని, మళ్ళీ స్కూల్ ఐపోయాక లిఫ్ట్ అడిగి ఇంటికి వెళ్ళేవాడినని చెప్పడంతో సభ అంతా నవ్వులతో నిండిపోయింది.

పాలిటెక్నిక్ చదువుతున్న దుర్గాప్రసాద్ వయసు ఎంత అని అడగడంతో 16 ఏళ్ళు అని చెప్పాడు దుర్గా ప్రసాద్, లైసెన్స్ రాదు కాబట్టి రోజూ తిరువూరు వెళ్ళడానికి బస్ పాస్ కావాలా అని అడిగితే బుడతడు సైకిల్ అడగడంతో సైకిల్ కొని ఇస్తానని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు హామీ ఇచ్చారు. కార్యక్రమం ముగిసే సమయానికి సైకిల్ తెప్పించి విద్యార్థి దుర్గాప్రసాదుకు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు అందజేశారు.

# విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ అవయవాలు, ఉపకరణాలు అందజేత

**అందజేసిన శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు -222 మందికి రూ.43.20 లక్షల విలువైన కృత్రిమ అవయవాలు, ఉపకరణాలు పంపిణీ**



**మైలవరం, జూన్ 15 జర్నలిస్ట్ ఫైల్:** మైలవరం నియోజకవర్గ పరిధిలోని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు 222 మందికి రూ.43.20 లక్షల విలువైన కృత్రిమ అవయవాలను, వివిధ ఉపకరణాలను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం పంపిణీ చేశారు. మైలవరంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులకు కావలసిన బ్యాటరీతో నడిచే మూడు చక్రముల బండ్లు, మూడు చక్రముల బండ్లు, వీల్ చైర్స్, చంక కర్రలు, చెవిటి మిషన్లు, కృత్రిమ అవయవాలు, క్యాలిపర్స్, ఏం.ఆర్. కిట్లు మొదలగు ఉపకరణాలను పంపిణీ చేశామన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న వీటిని సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. ఇంకా అర్జీలు పెట్టుకున్న వారికి త్వరలోనే కృత్రిమ అవయవాలు, ఉపకారణాలను ఉచితంగా అందిస్తామన్నారు. ఏపీ విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సహాయ సంస్థ ద్వారా నియోజకవర్గంలోని విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 49 మందికి రూ.29,40,000/- విలువ చేసే బ్యాటరీతో నడిచే మూడు చక్రముల బండ్లు, 55 మందికి రూ.5,50,000/- విలువ చేసే మూడు చక్రముల సైకిళ్ళు, 29 మందికి రూ.5,52,300/- విలువ చేసే వీల్ చైర్లు, 36 మందికి రూ.36,000/- విలువ చేసి చంకకర్రలు, 29 మందికి రూ.1,85,600/- విలువ చేసే చెవిటి మిషన్లు, 12మందికి రూ.12,000/- విలువ చేసే చేతి కర్రలు, 9 మందికి రూ.45,000/- విలువ చేసి రోలేటరులు... మొత్తం 222 మందికి రూ.43,20,900/- విలువ చేసి ఉపకరణాలు ఉచితముగా అందజేసినట్లు శాసనసభ్యులు కృష్ణప్రసాదు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చట్టావ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

### ఎస్ ఐ జి. సత్యనారాయణ...



**పెడన, జూన్ 15 జర్నలిస్ట్ ఫైల్:** పెడన పట్టణంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో శనివారం పట్టణంలోని వివిధ ప్రాంతాలలో రైడ్ నిర్వహించిన పెడన ఎస్ఐ గంట్ల సత్యనారాయణ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ కనిపించిన 8 మందిని అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్టపరంగా నేరమని, ఇలాంటి చర్యలపై ఇకపై ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా ఈ రైడ్ నిర్వహించామని తెలిపారు.అలాగే మండల పరిధిలో జూద క్రీడలు నిర్వహిస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ప్రజలు శాంతిభద్రతలు కాపాడేలా సహకరించాలని, ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని హెచ్చరికలు జారీ చేశారు.

# కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో 628 మందికి రూ.5కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు

### తాజాగా సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థికసాయం అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**మైలవరం, జూన్ 15 జర్నలిస్ట్ ఫైల్:** ఎన్డీఏ కూటమి ఏడాది ప్రభుత్వ సుపరిపాలనలో మైలవరం నియోజకవర్గం పరిధిలోని 628 మందికి రూ.5కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు.మైలవరంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను, సీఎం సందేశ పత్రాలను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు లబ్ధిదారులకు శనివారం అందజేశారు. తాజాగా రెడ్డిగూడెం మండలంలోని 4 గురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.3.73 లక్షలు మంజూరయ్యాయి. మైలవరం మండలంలోని 5 గురు లబ్ధిదారులకు రూ.5.37 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరయ్యాయి. జి.కొండూరు మండలంలోని 10 మందికి రూ.4.90 లక్షలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. ఈ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం కి, శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు

గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) : తెలుగు తమ్ముళ్ల ఆదర్శప్రాయ నాయకుడు, తెలుగుజాతికి ఆత్మగౌరవం చేకూర్చిన మహానేత నందమూరి తారకరామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం తక్కెళ్ళపాడులో ఆదివారం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, పొన్నూరు శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ, "ఎన్టీఆర్ బడుగు, బలహీన వర్గాల శక్తిని గుర్తించిన మహానేత. మహిళల స్థాయిని అభివృద్ధి చేయడంలో ఎనలేని కృషి చేశారు. ప్రజల మధ్య తిరుగుతూ, వాళ్లతో కలిసి జీవిస్తూ రాజకీయ నాయకుడి నిర్వచనాన్ని మార్చారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, నారా లోకేష్ విద్యావంతులను రాజకీయాల్లోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారు," అన్నారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో జరిగిన దారుణాలను గుర్తు చేస్తూ, దొంగ సర్టిఫికెట్లు, అక్రమ బిల్లులు, రోడ్ల నాశనం వంటి అనేక విషయాలను ఆయన ప్రస్తావించారు. "ఆంధ్రులపై దేశవ్యాప్తంగా నిందలు వచ్చే స్థితిని జగన్ ప్రభుత్వం కల్పించింది," అని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చిన మొదటి ఆరు నెలల్లోనే అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించినట్టు చెప్పారు. ముఖ్యంగా నందివెలుగు వంతెన నిర్మాణం త్వరలో ప్రారంభం కానుందని ప్రకటించారు. తల్లికి వందనం పథకంతో విద్యార్థుల తల్లులకు రూ. 13,000 వరకూ నేరుగా జమ చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ లకు పాలాభిషేకం నిర్వహించారు. అదే కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. "అన్న ఎన్టీఆర్ చూపిన మార్గం – తెలుగువారి గర్వం. అదే మార్గంలో నడుస్తూ ప్రజల శ్రేయస్సే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.



## గుంటూరులో బైకు స్టంట్లపై పోలీసులు కఠిన చర్యలు - యువకుడికి కౌన్సిలింగ్

గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) : గుంటూరు నగర వీధుల్లో బైకు మీద సాహసాలు చేస్తూ, సాధారణ వాహనదారులను భయభ్రాంతులకు గురిచేసిన యువకుడిపై గుంటూరు జిల్లా పోలీసులు చర్యలు తీసుకున్నారు. బైకు స్టంట్లతో ప్రమాదకరంగా ప్రవర్తించిన యువకుడిపై కేసు నమోదు చేసి, ట్రాఫిక్ పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా పోలీసు అధికారి ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు గుంటూరు వెస్ట్ ట్రాఫిక్ సీఐ నరసింహారావు నేతృత్వంలో ఈ చర్యలు చేపట్టారు. అనంతరం యువకుడు ఒక వీడియోలో స్పందిస్తూ, తన చర్య వల్ల తల్లిదండ్రులకు చీడు పేరుతోపాటు దుఃఖం కలిగిందని పశ్చాత్తాపం వ్యక్తం చేశాడు. అలాగే, తన లాంటి మరెవ్వరూ ఇలా బైకు స్టంట్లు చేయకూడదని, ప్రమాదాన్ని ఆహ్వానించకూడదని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు అనధికార బైకు స్టంట్లు, రేసులపై కఠినంగా వ్యవహరిస్తామని, చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ హెచ్చరించారు. యువత ఉచితంగా వీధుల్లో స్టంట్లు చేయడం తగదు, ఇది వారి జీవితాలకే కాక, ఇతర ప్రయాణికుల భద్రతకూ ముప్పుగా మారుతుందని అన్నారు.

## తల్లికి వందనం, సన్న బియ్యం పథకాలకు తెలుగునాడుఉపాధ్యాయ సంఘం ప్రశంస

అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) : ఎన్నికల హామీలను అమలు చేస్తూ తల్లుల పట్ల గౌరవాన్ని చాటిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలను తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ప్రశంసించింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం ద్వారా 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకూ చదివే విద్యార్థులకు వారి తల్లుల ఖాతాల్లో ప్రతిఒక్కరికి రూ. 15,000 చొప్పున నేరుగా జమ చేస్తున్నదని గుర్తుచేసింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీరామశెట్టి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో మాట్లాడుతూ, "ఒక తల్లికి ఎంత మంది పిల్లలున్నా అంతమందికీ లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమైందన్నారు. ఉదాహరణకు ఇద్దరు పిల్లలు ఉన్న తల్లికి రూ. 30,000, ముగ్గురు పిల్లలు ఉంటే రూ. 45,000, నలుగురు పిల్లలు ఉంటే రూ. 60,000 లబ్ధి లభించనుంది" అని వివరించారు. అలాగే, రాష్ట్రంలో విద్యార్థుల పోషకాహారం కోసం సన్న బియ్యం మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడాన్ని కూడా వారు ప్రశంసించారు. ఈ సదుద్దేశంతో ప్రాంతాల వారీగా ప్రత్యేకంగా భోజన మెనూలు సిద్ధం చేసి అందించడం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు.

## ముగిసిన రోటరీ కృత్రిమ కాళ్ళ పంపిణీ




○ ప్రాజెక్టు శ్రీ పాదం తో 128 మంది దివ్యాంగుల జీవితాలలో క్రొత్త వెలుగు

మంగళగిరి( జర్నలిస్ట్ ఫైల్ ) : రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి మరియు రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీ హీల్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 9 నుండి జరుగుతున్న రోటరీ కృత్రిమ కాళ్ళ పంపిణీ శిబిరంలో 3వ రోజు కూడా 35 మంది దివ్యాంగులకు 'ప్రభా ఫుట్' కృత్రిమ కాళ్ళను అమర్చారు. మంగళగిరి వీ టి జె ఎం అండ్ ఐ వి టి ఆర్ డిగ్రీ కాలేజీ ఆడిటోరియం లో జరుగుతున్న క్యాంపులో, ఆదివారం జరిగిన ముగింపు ఉత్సవంలో రోటరీ జిల్లా 3150 గవర్నరు శరత్ చౌదరి లబ్ధిదారులు మరియు రొటారియన్లను ఉద్దేశించి ప్రసంగించారు.
ఈ శిబిరంలో మొత్తం 128 మంది దివ్యంగులకు, ప్రభా ఫుట్ కృత్రిమ కాళ్ళను అమర్చడమే కాకుండా వారికి ఈ కాళ్ళను ఉపయోగించి నవడం, మెట్లు ఎక్కడం, కాలు ముడుచుకొని కూర్చోవడం వంటివి నేర్పించి తర్ఫీదు ఇచ్చినట్లు, గుజరాత్ లోని భావ్ నగర్ నుండి వచ్చిన ప్రోస్తెటిస్ట్&అర్థోటిస్ట్ డాక్టర్ రవి వాటలియ చెప్పారు
ప్రాజెక్టు శ్రీ పాదం, 128 మంది దివ్యాంగులు మెరుగైన జీవితం గడిపేందుకు కారణమైందనీ, సాధారణ కృత్రిమకాళ్ళకంటే ఈ ప్రభా ఫుట్ కాళ్ళు ఎంతో సౌకర్యవంతంగా ఉన్నట్లు లబ్ధిదారులు చెబుతున్నారనీ, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు ఆర్ టి ఎన్ గాజుల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ జూబిలీ హీల్స్ అధ్యక్షులు విసిరెడ్డి బాలకోటి రెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్ డైరెక్టర్ త్రిపురనేని మురలి, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి కార్యదర్శి అందె మురలి మోహన రావు, ప్రాజెక్టు ఛైర్మన్ అనిల్ చక్రవర్తి, క్లబ్ డైరెక్టర్లు పారేపల్లి నిరంజన్ గుప్త, వడ్లమూడి శ్రీనివాసరావు, చనుమోలు గోపాల్ ప్రెగడ రాజశేఖర్, అందే రేవంత్ కుమార్, మాయకుంట క్రాంతి కుమార్, మునగపాటి నాగరాజన్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్శిటీకి అగ్రస్థానం

○ నూతన విద్యా దిశకు మార్గదర్శిగా ఎదుగుతున్న ఏపీ ఎస్ఆర్ఎం



అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (IIRF)–2025 లో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్శిటీ సంచలన విజయాన్ని నమోదు చేసింది. "న్యూ ఏజ్ ఎమర్జింగ్ యూనివర్శిటీల" కేటగిరీలో దేశవ్యాప్తంగా ప్రథమ స్థానాన్ని సాధించి విద్యారంగంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తక్కువ సమయంలోనే గణనీయమైన అభివృద్ధి, పరిశోధనల పరంగా ప్రగతి, విద్యార్థులకు పరిశ్రమలతో అనుసంధిత ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఈ యూనివర్శిటీ ముందంజలో నిలిచింది. విద్యా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి చేర్చే దిశగా ఏపీ ఎస్ఆర్ఎం చేపడుతున్న చర్యలు అభినందనీయమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆధునిక సాంకేతికత, పరిశోధనా ఆవిష్కరణలు, విద్యార్థుల కోసం పరిశ్రమలతో భాగస్వామ్యం వంటి అంశాల్లో ఈ విశ్వవిద్యాలయం దేశంలోని అనేక ఇతర విద్యాసంస్థలకు ఆదర్శంగా నిలుస్తోంది. విద్యను సేవగా భావిస్తూ నూతన శకం ప్రారంభించిన ఏపీ ఎస్ఆర్ఎం, విద్యార్థుల భవిష్యత్ నిర్మాణానికి మార్గదర్శిగా నిలుస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా విద్యావేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు మాట్లాడుతూ, సాంకేతికత, నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇచ్చే దృక్పథం, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి, సామాజిక బాధ్యతపై దృష్టి వంటి అంశాల్లో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్శిటీ దిక్సూచిగా నిలుస్తోంది అన్నారు. నేటి యువతను ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దే దిశగా ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం చేపడుతున్న మార్గదర్శక చర్యలు విద్యా రంగానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఈ విజయంతో రాష్ట్రంలో ఉన్నత విద్యకు కొత్త దిక్సూచి ఏర్పడిందని అభిప్రాయపడుతున్నారుఈ ర్యాంకింగ్ ద్వారా రాష్ట్రంలోని విద్యాసంస్థల ప్రతిష్ట మరింత పెరిగిందని, ఇది ఇతర యూనివర్శిటీలను సైతం విశ్వ ప్రమాణాల దిశగా నడిపించేలా చేస్తుందని విశ్లేషకులు పేర్కొన్నారు.

## యోగ జీవితంలో భాగమవ్వాలి




○ మానసిక, శారీరక ఆరోగ్యం యోగతోనే సాధ్యం
○ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
○ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో యోగ పోటీల నిర్వహణ

గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం కలుగుతుందని ప్రతి ఒక్కరూ యోగాని జీవన విధానంలో భాగం చేసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ సూచించారు. గుంటూరులోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఓంకార్ యోగ ఫౌండేషన్ సహకారంతో యోగ కాంపిటేషన్స్ నిర్వహించారు కార్యక్రమానికి నసీర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోబోతున్నామని తెలిపారు. దీనికి సంబంధించిన రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రణాళికాబద్ధంగా యోగ కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. ప్రస్తుత ఉరుకుల, పరుగుల జీవితంలో అందరికీ ఆరోగ్యపై శ్రద్ధ తగ్గిపోయిందని చెప్పారు. దీని కారణంగా బీపీలు షుగర్ లు వచ్చేస్తున్నాయని తెలిపారు. సరైన యోగా సాధన ద్వారా అనారోగ్యాలను దూరం చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుంచే యోగా నేర్చుకోవడం సంతోషకరమని చెప్పారు. మనిషికి శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం కూడా ప్రధానమైందని, యోగ ద్వారా ఇది సాధ్యమవుతుందని వివరించారు. అనంతరం ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందజేశారు.

## సెంట్రల్ జి.ఎస్టి కమీషనర్ సాధు నరసింహారెడ్డి కి 'కార్ల్ లాండ్‌స్టీనర్ ' అవార్డు



గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) : తలాసీమియా రోగుల కోసం 2023, 2024 సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని 50 కి పైగా కేంద్రాల్లో భారీ రక్తదాన శిబిరాలు నిర్వహించిన సెంట్రల్ జి.ఎస్.టి కమిషనర్ సాధు నరసింహారెడ్డి కి భారత రెడ్ క్రాస్ సొసైటీ ప్రతిష్టాత్మకమైన ' కార్ల్ లాండ్‌స్టీనర్ ' అవార్డు అందచేసింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం గుంటూరు నగరం పాలెం లోని భారతీయ విద్యా భవన్ లో జరిగిన కార్యక్రమం లో కస్టమ్స్, జి.ఎస్.టి కమిషనర్ సాధు నరసింహారెడ్డి కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా 'కార్ల్ లాండ్ స్టీనర్' అవార్డు ప్రదానం చేసారు. సమాజం పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనంగా ఈ అవార్డు ఆయనకు అందచేసినట్లు రెడ్ క్రాస్ సంస్థ తెలిపింది. రక్త దాన కార్యక్రమాల్లో ఇతరులకు స్ఫూర్తి నింపేలా ఆయన సేవలు వున్నాయంది. కమిషనర్ నరసింహారెడ్డి తమ సిబ్బంది ద్వారా రాష్ట్రమంతటా నెలకొల్పిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాల్లో 2023 లో 1440 యూనిట్లు 2024 లో 4100 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఆ కృషికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆయనకు గుర్తింపు కల్పించాయి. తలాసీమియా రోగుల కోసం రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంచడంలో కూడా ఆయన క్రియాశీలంగా వ్యవహరించారు. రక్తదానం మరియు సామాజిక సేవల్లో నరసింహారెడ్డి చేసిన అసాధారణ సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ఆయన అందుకున్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు



○ నేర ప్రవృత్తిని విడనాడాలి సత్ప్రవర్తన తో మెలగాలి
○ రౌడీ షీటర్లు భూ దందాలు, సెటిల్మెంట్లు, గొడవలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటాం
○ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం
○ రౌడీ షీటర్ లో ఆయా గ్రామాలలో రౌడీయిజానికి దిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం
○ పిడియాక్ట్ లు, కేసులు నమోదు చేయడం జరుగుతుంది
○ మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్

మంగళగిరి( జర్నలిస్ట్ ఫైల్ ) : రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని,ఎలాంటి గొడవలకు, భూదందాలకు పాల్పడకూడదని మంగళగిరి రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. ఆదివారం మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, ఎలాంటి గొడవలకు, భూదందాలకు, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం, దౌర్జన్యాలకు, అసాంఘిక చర్యలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, పాల్పడకూడదని,గ్రామీణ ప్రాంతాలలో విద్వేషాలు సృష్టించకుండా ఉండాలని, అన్ని వివాదాలకు దూరంగా ఉండాలని రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. అలా కాకుండా గొడవలు సృష్టించి ప్రజలను భయాందోళనకు గురిచేస్తే పిడి యాక్టు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన రౌడీ షీటర్లను హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా రౌడీషీటర్లు, భూ దందాలకు, అసాంఘిక చర్యలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే గ్రామీణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గాంధీ పార్క్ లో మెగా యోగా కార్యక్రమానికి రంగం సిద్ధం



గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) : జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర 2025 కార్యక్రమాల్లో భాగంగా, గుంటూరు నగరంలో జూన్ 16వ తేదీ సోమవారం ఉదయం 6 గంటలకు గాంధీ పార్క్ లో మెగా యోగా కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నగర పాలక సంస్థ తగిన ఏర్పాట్లను ప్రారంభించింది. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు సంయుక్తంగా గాంధీ పార్క్ లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్లు మాట్లాడుతూ, మే 21 నుంచి జూన్ 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న యోగాంధ్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా గుంటూరులోని ప్రజలు, విద్యార్థులు, యోగా శిక్షకులు, అభ్యాసకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సీనియర్ సిటిజన్లు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొనేలా ప్రత్యేక ప్రచారం చేపడుతున్నట్టు తెలిపారు. గాంధీ పార్క్ లో మైక్ సిస్టం, గ్రీన్ మ్యాట్, త్రాగునీటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పారిశుధ్య పనులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలంతా యోగా కార్య%ఖునెతీ%మానికి హాజరై ఆరోగ్య జీవితాన్ని ఆకర్షించాలన్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లలో డిప్యూటీ కమిషనర్లు డి. శ్రీనివాసరావు, సి. హెచ్. శ్రీనివాసరావు, టి. వెంకటకృష్ణయ్య, ఇంజనీరింగ్ అధికారులు ఈ.ఈ సుందర రామి రెడ్డి, డి.ఈ.ఈ హనీఫ్, ప్రజారోగ్యాధికారులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపుకు వ్యతిరేకంగా నిరసన

○ జ్రిల్లా, మండల కేంద్రాల్లో ధర్నాలు
○ క్రార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపు

విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్ ) : తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగుల, కార్మికుల పని గంటల పెంపుని రాష్టా స్థాయి ఉద్యోగ కార్మిక సంఘాల ఐక్యవేదిక తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ మేరకు కార్మిక సంఘాల రాష్ట్ర నాయకుల సమావేశం విజయవాడలోని యంబి భవన్ లో శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఈనెల 20వ తేదీన జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, ధర్నాలు చేయాలని ఉద్యోగ, కార్మికులకు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికులు ఇకనుంచి 10 గంటల పని చేయాలని క్యాబినెట్ తీర్మానం చేసి జీవో జారీ చేయటాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్రస్థాయి కార్మిక సంఘాలతో ఆ అంశాల పట్ల చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలు సరైనది కాదని తప్పుపట్టారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికుల పోరాటాల ఫలితంగానే 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. 8 గంటల పని విధానం అనేది శాస్త్రీయమైన ఆలోచన విధానమని ప్రభుత్వం పునరాలోచించాల్సిన అవసరం ఉందన్నారు. రోజుకి 24 గంటల్లో 8 గంటల పని, 8 గంటల కుటుంబ సేవలు, 8 గంటల నిద్ర అనేది ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించిన విజయమని ప్రభుత్వం గుర్తించాలన్నారు. బడా కార్పొరేట్ సేవల్లో తనమునకులైన రాష్ట్ర ప్రభుత్వం, కార్మికుల శ్రమను వారికి దోచి పెట్టేందుకు, వారికి లాభాలు అర్జించి పెట్టేందుకే 10 గంటల పని విధాన నిర్ణయమని విమర్శించారు. అదనపు గంటలు కూడా పని చేయవచ్చని, మహిళలు కూడా రాత్రులు డ్యూటీలో కూడా చేయవచ్చని నిర్ణయాలు చేయడమంటే కార్మికులను వెట్టి చాకిరి చేయించుకునే విధానానికి నెట్టివేయటమేనన్నారు. మళ్ళీ బానిస వ్యవస్థకు కార్మికులను బానిస బతుకులకు తీసుకుపోతారని ప్రశ్నించారు. పగలే మహిళలకు రక్షణ లేకుండా పోతుంటే, అర్ధరాత్రి చీకటిలో ఇక రక్షణ ఉంటుందా అని ఎద్దేవా చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రాంపల్లి రవీంద్ర మాట్లాడుతూ ఏడాది గడిచిన తర్వాత సూపర్ సిక్స్ లో ఒకటైన తల్లికి వందనం పథకాన్ని అమలు చేశామని ప్రభుత్వం గొప్పలు చెబుతుందని విమర్శించారు. వాస్తవానికి అర్హులందరికీ అందలేదన్నారు. 12 వేల ఆదాయం పరిమితి పెట్టి, దిగు ఆదాయం కలిగిన వారికి ఇచ్చా మంటున్నారని చెప్పారు. ప్రభుత్వ సర్వే లోపబోయిష్టంగా ఉందని, 12 వేల ఆదాయం ఏపాటిదని, మరలా సర్వే చేసి అర్హులైన వారందరికీ తల్లికి వందనం పథకం అందజేయాలని కోరారు. ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీవో వలన కార్మికులకు ఉద్యోగులకు ఉద్యోగ అభద్రతాభావం, పని ప్రదేశాల్లో అభద్రతాభావం కూడా పెరిగిపోతుందన్నారు. లేబర్ కోడ్ లాంటి నూతన చట్టాల వల్ల కనీస వేతనాలు, యూనియన్ లో పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కనుమరుగౌతాయని ఆవేదన వ్యక్తం చేశారు.



ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే పోలారి మాట్లాడుతూ మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం స్వాగతించవలసిన పథకమన్నారు. ఇందువల్ల ఆటో కార్మికులకు జీవనోపాధి సమస్య ఏర్పడుతుందన్నారు. వారిని కూడా అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. శ్రామిక మహిళా నాయకురాలు ధనలక్ష్మి మాట్లాడుతూ ఆశ అంగన్వాడి స్కీమ్ వర్కర్లుకు శ్రమకు తగ్గ వేతనం లభించటం లేదన్నారు. పిల్లాపాపలతో కుటుంబాలను ఈదటం బహుకష్టంగా తయారైందన్నారు. ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణ, ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ వెంకటసుబ్బయ్య, టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు మరీదు ప్రసాద్ బాబు, వైయస్సార్ టి యు జిల్లా అధ్యక్షులు విశ్వనాథ్ రవి, సిఐటియు రాష్ట్ర నాయకులు కే ఉమా మహేశ్వరరావు, ఏ వెంకటేశ్వరరావు, నగర నాయకులు నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, హెచ్ యంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు త్రినాథ్, ఇఫ్టూ నాయకులు ఖాజవలి తదితరులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## తల్లికి వందనం పథకంపై జగన్ బురదజల్లుతున్నా.. నిజాలు ఇవే...



● తల్లికి వందనం పథకంపై వాస్తవాలు వెల్లడి చేసిన పట్టాభిరామ్

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ, తల్లికి వందనం పథకంపై వైసీపీ నేతలు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో జరిగిన మోసాన్ని, ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేపట్టిన పారదర్శక నిధుల పంపకాన్ని గణాంకాలతో ప్రజల ముందుంచారు. చంద్రబాబు, లోకేష్‌ల నేతృత్వంలో జూన్ 12న ప్రారంభించిన తల్లికి వందనం పథకం ద్వారా 67.27 లక్షల విద్యార్థులకు లబ్ధి చేకూరిందని స్పష్టం చేశారు. జగన్ హయాంలో అమ్మఒడి పథకానికి 5 ఏళ్లలో ఇవ్వాల్సిన రూ. 50 వేల కోట్ల బదులు కేవలం రూ. 23,877 కోట్లు మాత్రమే ఇచ్చారని, టాయిలెట్ మెయింటెనెన్స్, స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పేర్లతో రూ. 2,178 కోట్ల కోతలు పెట్టారని తెలిపారు. ప్రతి విడతలో నిధులను తగ్గిస్తూ, లబ్ధిదారుల సంఖ్యను కుదిస్తూ మోసం చేశారని మండిపడ్డారు. చివరి విడతలో కేవలం 42.6 లక్షల విద్యార్థులకు మాత్రమే నిధులు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం తల్లికి వందనం పథకాన్ని 67.27 లక్షల విద్యార్థులకు వర్తింపజేసి, రూ. 8745 కోట్లు నేరుగా తల్లుల ఖాతాల్లోకి, మరో రూ. 1345 కోట్లు స్కూల్ అభివృద్ధికి కలెక్టర్ల ఖాతాల్లోకి పంపినట్లు తెలిపారు. ఒక్కరే బిడ్డ కలిగిన 18.55 లక్షల తల్లులు, ఇద్దరు పిల్లలున్న 14.55 లక్షల తల్లులు, ముగ్గురు పిల్లలున్న 2.10 లక్షల తల్లులు, నలుగురు పిల్లలున్న 20 వేల తల్లులకు లబ్ధి చేకూరిందన్నారు. ప్రజల బాగు కోసం చేసే పనులకు బురద జల్లడం వైసీపీ తత్వమని, నిస్సిగ్గుగా బహిరంగ ఆరోపణలు చేస్తున్న నేతలు నారా లోకేష్ సవాలుకు నాటకీయంగా స్పందించకుండా మౌనంగా ఉన్నారని విమర్శించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు వాస్తవాలు గ్రహించాలని పట్టాభిరామ్ పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య నాయకులు వారధిగా నిలవాలని, గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఆదివారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ వివిధ స్థాయి నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందనం పథకం గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. గతంలో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో ఇంట్లో ఎంతమంది ఉన్నా కేవలం ఒక్కరికి మాత్రమే అమ్మ ఒడి పథకం అమలు చేసేవారని, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా ఈ పథకాన్ని వర్తింప చేశారని తెలిపారు. దీని ద్వారా ముగ్గురు పిల్లలు ఉన్న కుటుంబంలో రూ. 39 వేల రూపాయలు నగదు జమయ్యాయని, పిల్లల చదువులకి తల్లిదండ్రులకు ఎలాంటి ఢోకా లేకుండా పోయిందని తెలిపారు. తల్లికి వందనంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత నాయకులదేనన్నారు. పది నెలల కాలంలో రాష్ట్రంలో పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, అమరావతి రాజధాని నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలు అమలు చేశామని, వీటన్నింటి గురించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలకు నాయకులకు ఏ కష్టం వచ్చినా తాను ముందుండి నిలబడతానని, ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రణాళికాబద్ధంగా కష్టపడి పనిచేసే వారికే తెలుగుదేశం పార్టీలో గుర్తింపు ఉంటుందని, ఈ విషయాన్ని అధిష్టానం మాటగా చెబుతున్నారని ఎమ్మెల్యే నసీర్ స్పష్టం వివరించారు.

## రైతాంగం ప్రయోజనం కోసమే పంట కాలువల ప్రక్షాళన

**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్ )** రైతాంగ ప్రయోజనాలకు తగు ప్రాధాన్యం కల్పిస్తూ పంట కాలువల మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

తెనాలి నియోజకవర్గ పరిధిలో ఒక కోటి 43 లక్షల నిధులతో చేపట్టిన పంట కాలువల మరమత్తు పనులను మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదివారం సాయంత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలోని అంగలకుదురు కోపల్లె గ్రామాల పరిధిలోని పంట కాలువల పూడికతీత పనులను పరిశీలించిన మంత్రి నాదెండ్ల మనోహర్, క్షేత్రస్థాయిలో లోప భూయిష్టంగా ఉన్న అంశాల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ పంట కాలువలు మరమ్మత్తు పనులకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. మంత్రి మనోహర్ వెంట కూటమి పార్టీల గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# బీసీల ప్రయోజనమే శంకర్రావు ఆశయం

● కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్ )** రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా బీసీల ప్రయోజనం కోసం నిరంతరం శ్రమించే నాయకుడు కేసన శంకర్రావు అని ఆయన పోరాట శైలి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చూశానని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కేసన శంకర్రావు అభినందన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని అభినందనలు తెలిపారు.

స్థానిక కొత్తపేటలోని శ్రీ రామకృష్ణ కవి కళాక్షేత్రం వేదికగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు అభినందన సభా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కులగణన ద్వారా బీసీ సామాజిక వర్గాలకు మేలు చేయాలని సంకల్పంతో కేసన శంకర్రావు చేసిన పోరాటాల ఫలితంగా కేంద్రంలోని కూటమి ప్రభుత్వం కులగణనకు సానుకూలంగా స్పందించి ఆ దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో , బీసీ సంఘాలు ఘనంగా శంకర్రావు అభినందన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో పాటుగా, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి,బీసీ సంఘాల నాయకులు పాల్గొన్న, అభినందన సభలో, కేంద్ర మంత్రి ప్రెమోసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నిస్వార్థంగా ప్రతి నియోజకవర్గంలో కూటమి విజయం కోసం శంకర్రావు చేసిన కృషిని ప్రశంసించారు. పార్టీలకు అతీతంగా అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా, బీసీల ప్రయోజనం కోసం తమదైన విధానంతో శ్రమించడం శంకర్రావు విధానమని అన్నారు. ప్రజాక్షేత్రంలో పోరాటాలు చూసామని అన్నారు. దేశంలో అతిపెద్ద బీసీ నాయకుడు నరేంద్ర మోడీ అని, తను బీసీ కాకపోయినా పేదరికం నుంచి వచ్చిన వ్యక్తినని చంద్రశేఖర్ తన విద్యార్థి దశ గుర్తు చేసుకున్నారు. విజ్ఞానం వల్లే సమాజం ఉన్నత స్థాయికి వెళుతుందని, సంక్షేమం రిజర్వేషన్ కొంత వరకే ఉపయోగపడతాయని, సమాజంలోని ఆర్థిక అసమానతలు తగ్గే సమస్య ఉండదన్నారు. రాజకీయాలను డబ్బు శాసించే స్థాయిని చూస్తున్నామని, నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాలని కొత్తగా రాజకీయాల్లోకి వచ్చేవారు ఈ పరిస్థితులను జీర్ణించుకోలేని విధానం ఉందన్నారు. అన్ని కులాల్లోనూ ఐఏఎస్ ఐపీఎస్ చేసిన వారు ఉన్నప్పటికీ, వారి సామాజిక వర్గాల గురించి పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. నేడు ఉన్న ప్రభుత్వాలు కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి లోకేష్ వీరందరూ కూడా బీసీల హక్కుల



పోరాటాలకు,మద్దతుగా వారి వంతుగా కృషి చేస్తున్నారని తెలిపారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా శంకరరావుతో తమకున్న పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు బీసీల ప్రయోజనాల కోసం గొప్ప గొప్ప వ్యక్తులు ఈ ప్రాంతంలో వారి స్థాయిలో పోరాటాలు చేశారని, కేసన శంకర్రావు బీసీల ప్రయోజనాల కోసం చేస్తున్న పోరాటాలు స్ఫూర్తిదాయకమన్నారు. బీసీ నాయకత్వానికి సముచిత స్థానం కల్పించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ బీసీల కోసం విధానంతో కూడిన పయనం ,అలుపెరుగని పోరాటం దశాబ్దాలుగా చేస్తున్న వ్యక్తి శంకర్రావు అని అభినందనలు తెలిపారు బీసీలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. జాతీయస్థాయిలో బీసీల కోసం పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే అయితే, రాష్ట్రంలో బీసీల కోసం పోరాటం చేస్తున్నది శంకర్రావు అని, ఆయన ఆంధ్రప్రదేశ్ కు పూలే అని అభినందనలు తెలిపారు మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ బీసీల కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్న వ్యక్తి శంకర్రావు అని కొనియాడారు. దేశం అభివృద్ధి చెందుతుందని ఇతర దేశాలతో పోటీ పడుతుందని ఈ అభివృద్ధిలో బలహీన వర్గాల పాత్ర ఎంత, వారికి ఏ మేరకు ఫలాలు అందుతున్నాయి, ఈఅంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరగాల్సి ఉందన్నారు. దేశంలో అత్యధికంగా ఉన్న బీసీలు వ్యాపారవేత్తలుగా ఇతర రంగాల్లో ఆర్థికంగా బలోపేతం



కాలేకపోవడానికి గల కారణాలపై శంకర్రావు వంటి సామాజిక స్పృహ గల నాయకులు చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం అతిథుల సమక్షంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగ శంకర్రావు మాట్లాడుతూ గౌతు లచ్చన్న స్ఫూర్తితో ఎన్టీఆర్ ఆశీస్సులతో రాజకీయాల్లోకి వచ్చి ఓటమి చెందినా, ఎప్పుడూ తను నమ్మిన సిద్ధాంతాన్ని అనుసరించేందుకు వెనుకాడ లేదన్నారు పేద ప్రజల కోసమే తన జీవితకాలం సేవలు కొనసాగిస్తా అన్నారు

సన్మానాలు సత్కారాలు కంటే ప్రజలు తరపున పోరాటం చేయడమే తనకు ఇష్టం అన్నారు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షతను ప్రశంసించారు. గతంలో బీసీలకు సేవ చేసే విధంగా ఉన్నత పదవి కల్పిస్తాని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ప్రధానిగా కాకుండా సామాన్యమైన వ్యక్తిగా అందరిలో కలిసిపోతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంవత్సరాలు పాలించిన తమని కనీసం పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో బీసీల కోసం పాటుపడిన మొదటి వ్యక్తి ఎన్టీఆర్ అని ఓబీసీలకు ఎంతో కొంత న్యాయం జరిగిందంటే అది నరేంద్ర మోడీ వల్ల జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాల నుండి వచ్చిన బిసి, కులాలకు చెందిన నాయకులు, శంకర్రావు అభిమానులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలి:జూలకంటి




ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఉపాధ్యాయులకు సన్మానం



పూర్వ విద్యార్థుల సత్కార సభలో మాట్లాడుతున్న ఎం.ఎల్. ఏ జూలకంటి బ్రహ్మారెడ్డి



చదువు చెప్పిన గురుదేవులను సత్కరించి, పాద నమస్కారం చేస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్.

● పూర్వ విద్యార్థులైన ప్రజా ప్రతినిధులకు సత్కారం

**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** అత్యుత్తమ విద్యను అందించి, అభివృద్ధికి సోపానంగా నిలిచిన పాఠశాలల పురోభివృద్ధికి పూర్వ విద్యార్థులు తోడ్పడాలని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి కోరారు. ఆదివారం గుంటూరు బృందావన్ గార్డెన్స్ లోని వేంకటేశ్వర దేవస్థాన కళ్యాణ మండపంలో జరిగిన పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ పూర్వ విద్యార్థులైన ప్రజా ప్రతినిధుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి స్కూలు పూర్వ విద్యార్థి మోదుగుల వాసుదేవ రెడ్డి అధ్యక్షత వహించారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ.. విద్య నేర్పి, విద్యార్థుల పురోభివృద్ధికి తోడ్పడిన పాఠశాలలకు జీవితాంతం రుణపడి ఉండాలన్నారు. ప్రజా ప్రతినిధిగానే కాకుండా, పూర్వ విద్యార్థిగా తనకు విద్యను నేర్పిన సీతారామయ్య హైస్కూల్ అభివృద్ధికి తుది శ్వాస వరకు కృషి చేస్తానన్నారు. మైలవరం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ..నాటి నుండి నేటి వరకు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా, సీతారామయ్య హైస్కూల్ విద్యారంగంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. వినయ విధేయతలు, నాయకత్వ పటిమ, కష్టించే తత్వం తనకు తన స్కూల్ ఇచ్చిన వరాలన్నారు.

గుంటూరు నగర మేయర్ కోవెలమూడి నాని మాట్లాడుతూ..తన ఉన్నతికి, సమాజంలో తన గౌరవప్రదమైన స్థానానికి సీతారామయ్య హైస్కూలే కారణమన్నారు. స్కూలు అభివృద్దే పూర్వ విద్యార్థిగా తన ధ్యేయమన్నారు. పూర్వ విద్యార్థులు రాజకీయ నేత తాళ్ల వెంకటేష్ యాదవ్, పోలీసు ఎ.సి.పి గుంటుపల్లి శ్రీనివాస్, ప్రొఫెసర్ ద్వారక సుశీల తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా సీతారామయ్య హైస్కూల్ లో విద్యను అభ్యసించి, ప్రస్తుతం ప్రజాప్రతినిధులుగా వ్యవహరిస్తున్న జూలకంటి బ్రాహ్మారెడ్డి, వసంత కృష్ణ ప్రసాద్, కోవెలమూడి రవీంద్ర లను పూర్వ విద్యార్థి సంఘ నాయకులు గోగినేని విజయ్ కుమార్, మోదుగుల వాసుదేవ రెడ్డి, జవహర్ ల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందచేసారు.

అనంతరం సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహనరావు, పున్నయ్య, విజయకుమారి తో పాటు 40 మంది టీచర్లను సన్మానించారు. తొలుత సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మున్సిపల్ ఈ ఈ నాగమల్లేశ్వరరావు, అర్.వి.అర్ మాజీ ప్రిన్సిపాల్ కోట శ్రీనివాస్, డాక్టర్ యశోద, శాంతిశ్రీ, అనంత శేఖర్, గట్టినేని వెంకటేశ్వరరావు, మండలి శ్రీనివాస్, గుమ్మడి సీతారామయ్య చౌదరి, పెద్ది శ్రీనివాస్, దివాకర్, కొమ్మినేని కోటేశ్వరరావు, బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

## నా తొలి గురువు నాన్నగారు ఎన్టీఆర్: నారా భువనేశ్వరి



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఫాదర్స్ డే సందర్భంగా నారా సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ఆసక్తికర ట్వీట్ చేశారు. నా జీవన ప్రయాణానికి దారి తెచ్చిన తొలి గురువు మా నాన్న గారు స్వర్గీయ డా.నందమూరి తారక రామారావు. ఆయన జీవితం నాకొక పాఠశాల. ఆయన చూపిన విలువలు, సేవా తపన, ప్రజల పట్ల ఉండే ప్రేమ, మార్గదర్శకంగా నాన్న గారి నుంచి నేర్చుకున్న సూత్రాలు. తండ్రి అనే బంధం ఒక మనిషి ఎదుగుదలలో కీలకపాత్ర పోషిస్తుంది. అని నారా భువనేశ్వరి తెలిపారు.


## కేంద్ర మంత్రికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్వాగతం



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** గుంటూరులోని టొబాకో బోర్డ్ కార్యాలయాన్ని సందర్శించిన కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్‌కు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి హార్దిక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె కేంద్ర మంత్రికి మొక్కను బహుకరించి ఆతిథ్యం తెలిపారు. కేంద్రమంత్రి పర్యటనలో భాగంగా టొబాకో బోర్డ్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి పలువురు అధికారులు, రైతుల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, బోర్డ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నన్నెవ్వరూ పీకలేరు

## డిప్యూటీ సీఎం పవన్ కు ఫారెస్ట్ ఆఫీసర్ సవాల్



● శ్రీశైలం అటవి శాఖలో బదిలీ అయినప్పటికీ ...ఫెవికల్ వేసుకుని కదలని అధికారి

**శ్రీశైలం ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆత్మకూరు అటవీశాఖలో ప్రభుత్వం చేపట్టిన బదిలీల ప్రక్రియలో ప్రభుత్వాన్ని అపహాస్యం చేసి ధిక్కరించే పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే నంద్యాల, ప్రకాశం జిల్లాల్లోని పలువురు ఫారెస్ట్ రేంజ్ అధికారులను ఈనెల 6న బదిలీ చేశారు. అయితే అందులోని కొందరు అధికారులు కొత్త పోస్టుల బాధ్యతలు స్వీకరించగా, మరికొందరు మాత్రం బదిలీపై చలనం లేని వైనం ప్రాధాన్యం సంతరించుకుంది.

**బదిలీ అయ్యినా కుర్చీపై గట్టిగా కూర్చున్న అధికారి!**

ప్రత్యేకంగా శ్రీశైలం ఫారెస్ట్ రేంజ్‌లో బదిలీ అయిన ఓ అధికారి, ఇప్పటికీ అక్కడే విధులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. "నన్నెవ్వరూ పీకలేరు" అన్న ధీమాతో ఉన్నారంటూ, అదే షీటులో కూర్చుని కొనసాగుతున్నారని స్థానిక సిబ్బంది మధురంగా గుసగుసలాడుతున్నారు. ఈ వ్యవహారం ప్రస్తుతం అటవిశాఖలో చర్చనీయాంశంగా మారింది.

**లింగాలగట్టు టోల్ గేట్... లక్షల ఆదాయ కేంద్రం**

శ్రీశైలం రేంజ్ పరిధిలో లింగాలగట్టు టోల్ గేట్ కీలక ఆదాయ వనరుగా ఉంది. శని, ఆదివారం, సోమవారాల్లో లక్షలాది యాత్రికుల వాహనాలు ఇక్కడి నుంచి శ్రీశైలం శిఖరానికి చేరతాయి. ఒక్కో కారుకు రూ. 70 టోల్ వసూలవుతోంది. మరోవైపు శిఖర ప్రాంతంలోని మరో టోల్ గేట్, గణపతి ఆలయం వద్ద పార్కింగ్ ఫీజులు, ఫారెస్ట్ పరిధిలో తాత్కాలిక షాపుల అద్దెలు కూడా ఆదాయానికి మూలస్తంభాలుగా నిలుస్తున్నాయి. ఈ ఆదాయ మార్గాలు చూస్తే, బదిలీ అయిన అధికారులు ఆ స్థానం వదలకుండా ఎందుకు తిష్ట వేసుకున్నారన్నది తేలిపోయినట్టే. అక్రమ ఆదాయ మార్గాలు పోయాయనే కారణంగానే ఆ అధికారి స్థానాన్ని వదలడంలేదన్న ఆరోపణలు బలపడుతున్నాయి. స్థానికులు, ఉద్యోగ సంఘాల వర్గాలు ఈ వ్యవహారంపై తీవ్రమైన సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. బదిలీకి రాజకీయం అడ్డంగా? అధికారి బదిలీపై రాజకీయంగా ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికే బదిలీని నిలిపివేయాలని సదరు అధికారి ఏదో ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. 14 రోజులు గడుస్తున్నా బాధ్యతలు అప్పగించకుండా కుర్చీతో అంటిపెట్టుకున్న తీరుపై విమర్శలు పెరిగిపోతున్నాయి. ఈ బదిలీ వ్యవహారాన్ని తీవ్రంగా తీసుకోవాలని ప్రజాసంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. అక్రమ ఆదాయం నిలువరించాలంటే ఇలాంటి అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నాయి. ఇంతకు ఆ అధికారి స్టేషన్ వదిలేనా? లేక రాజకీయం ముందు ప్రభుత్వం మౌనంగా నిలిచిపోతుందా? సమాధానం రానున్న రోజుల్లో బయటపడనుంది.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467